


# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక







మంగళవారం 04-11-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 184 రూ॥ 6.00


# ఘోర రోడ్డు ప్రమాదం


## 24 మంది మృతి

## ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన కంకర లారీ












- ప్రమాదంలో 24 మంది ప్రయాణికుల మృతి
- 15 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు
- టిప్పర్ డ్రైవర్ స్పీడు కంట్రోల్ చెయ్యలేకపోవటంతోనే ప్రమాదం
- నుజ్జు నుజ్జు అయిన బస్సు, టిప్పర్
- గ్రీన్ ట్రైబ్యునల్ కేసు వల్లే పనులు ఆలస్యం
- రహదారి విస్తరణ పనులు వేగవంతం చేస్తాం:పొన్నం, శ్రీధర్ బాబు



- బాధితకుటుంబాలను పరామర్శించిన మంత్రి పొన్నం

### మృతుల కుటుంబాలకు 5లక్షలు, గాయపడినవారికి 2లక్షలు ఎక్స్ గ్రెషియా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

చేవెళ్ల, నేటిధాత్రి:
ఒక్క ప్రమాదం ఎన్నో కుటుంబాలలో విషాదం నింపింది. రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును కంకరలారీ ఢీ కొట్టింది. 17 మంది అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో క్షతగాత్రులైన పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించగా చికిత్స పొందుతూ మరో ఏడుగురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మృత్తుల సంఖ్య 24 కు చేరింది.

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ గేట్ సమీపంలో ఘోరం జరిగింది. తాండూరు డిపోకు చెందిన ఎక్స్ ప్రెస్ ఆర్టీసీ బస్సు హైదరాబాద్ కు బయలుదేరింది. ఎక్స్ ప్రెస్ బస్సే అయినప్పటికీ పల్లె వెలుగు పేరిట నడపడం, ప్రతి స్టాపులో ఆపుతు రావటంతో విద్యార్థులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో ఎక్కారు. కంకర్ లోడుతో వెళ్తున్న టిప్పర్ మీర్జాగూడ టర్నింగ్ పాయింట్ లో స్పీడును కంట్రోల్ చేయలేకపోవడంతో అదుపుతప్పి బస్సును ఢీ కొట్టింది. ఆపై రోడ్డుపై గుంత ఉండటంతో అదుపుతప్పి టిప్పర్ అలాగే బస్సు మీద ఒరిగిపోయింది. బస్సు ఫస్ట్ ట్రిప్ కావడంతో బస్సులో అధిక సంఖ్యలో 72 మంది ప్రయాణికులు ఎక్కారు. బస్సు మిర్జాగూడ మలుపుకు చేరుకోగానే చేవెళ్ల నుండి మన్నెగూడ వైపు వెళుతున్న టిప్పర్ ప్రమాదం దాటికి బస్సు ముందు సగ భాగం ఒకవైపు పూర్తిగా ధ్వంసమయ్యింది. బస్సు, టిప్పర్ డ్రైవర్లు అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన గురించి సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూర్పుకుపోయిన క్షతగాత్రులను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలం వద్ద బస్సులో దృశ్యాలు హృదయ విధారకంగా మారింది. తమను కాపాడాలంటూ కంకరలో కూరుపుకుపోయిన వాళ్ళు వేడుకోవడం అచేతనంగా కొందరు పడి ఉండటం కలవరపాటుకు గురిచేసింది. ఈ ప్రమాదంలో తొలుతా 19 మంది మరణించినట్లు అధికారులు ప్రకటించారు. మరో 32 మందికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వాళ్లలో పలువురు పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య 24 కు పెరిగింది. కంకర టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఘోరం జరిగినట్లు తెలుస్తుంది. టిప్పర్ అతివేగం వల్ల ఈ ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమిక అంచనకు వచ్చారు. మితిమీరిన వేగంతో దూసుకొచ్చిన టిప్పర్ అదుపుతప్పి బస్సుపై బోల్తా పడిందని పోలీసులు ధ్రువీరించారు. కంకర మొత్తం బస్సులో ఉన్న ప్రయాణికులపై పడిపోవడంతో ఈ తీవ్రత ఎక్కువైందని తెలుస్తుంది. ప్రమాద సమయంలో బస్సులో 72 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. ఆదివారం సెలవు కావడంతో సిటీ నుంచి వెళ్లిన వాళ్ళు తిరుగుపైనట్లు స్పష్టం అవుతుంది. ఈ ప్రమాదంలో విద్యార్థులు, ఉద్యోగులే ఎక్కువగా ఉన్నారు.. మొత్తం 24 మంది మృతుల్లో 10 మంది మహిళలు, ఒక చిన్నారి 13మంది పురుషులు (ఇద్దరు డ్రైవర్లు సహా)ఉన్నారు. మృతుల్లో 6 నెలల పసికందు,ఆమె తల్లి కూడా ఉండటం హృదయం కలిచివేసింది. కేబిన్ లలో ఇరుక్కుపోయిన టిప్పర్, బస్సు డ్రైవర్ ల మృతదేహాలను బయటకు తీశారు. జెసిబి సహాయంతో కంకరను పూర్తిగా తొలగించి మరో 15 మంది ప్రయాణికులను కాపాడారు.ఈ ప్రమాదం వల్ల చేవెళ్ల-వికారాబాద్ బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో అధికారులు ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్ క్లియర్ చేశారు.





## మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్ గ్రెషియా :పొన్నం

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో24 మంది ప్రయాణికులు మృతి చెందారు. ప్రమాద ఘటన తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. మృతుల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు 5 లక్షల చొప్పున రాష్ట్రప్రభుత్వం ఎక్స్రేషియా ప్రకటించినట్టు వెల్లడించారు. క్షతగాత్రులకు 2లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నట్లు ప్రకటించారు.



ఈ ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, అయినా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు 2లక్షల చొప్పున, గాయపడిన వారికి 50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు ఎంపీ తెలిపారు.



## సీఐ భూపాల్ శ్రీధర్ కు గాయం :

సహాయక చర్యలో పాల్గొన్న సీఐ భూపాల్ శ్రీధర్ కు గాయాలయ్యాయి. సహాయక చర్యలు చేపడుతున్న సీఐ భూపాల్ శ్రీధర్ కాలుపై జెసిబి టైర్ ఎక్కడంతో ఆయన కాలుకి తీవ్ర గాయమయ్యింది. దీంతో ఆయన చేవెళ్లలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## రోడ్డు విస్తరణ పనుల పూర్తి ఎప్పుడో..

హైదరాబాద్- బీజాపూర్ జాతీయ రహదారి( ఎన్ హెచ్ 163) రహదారిపై నిత్యం ప్రమాదాలకు విలయంగా మారింది. నిత్యం ఏదో ఒక చోట ప్రమాదం జరుగుతూనే ఉంది. గత 8 నెలలక్రితం క్రితం ఆలూరు గేట్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం మరవకముందే, మరో ఘోర ప్రమాదం జరగడంతో స్థానిక ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీజాపూర్ నాలుగు లైన్ల జాతీయ రహదారి

2017 లో ప్రారంభం అయ్యింది. కాని నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ కేసు వల్ల ఈ రహదారి పనులు ఆగిపోయింది.

చేవెళ్ల లో తండ్రి కూతురు లారీప్రమాదం, ఆలూరు గేట్ వద్ద నలుగురిపైకి దూసుకెళ్లిన లారీ ప్రమాదం ఇలా నిత్యం ఒక ప్రమాదం జరుతూనే ఉంది. ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చెయ్యాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరూతున్నారు. జాతీయ రహదారి 163 (హైదరాబాద్-చేవెళ్ల-బీజాపూర్) ను మరణ ఉచ్చు అని పిలవడం అతిశయోక్తి కాదు. నిధుల విడుదలలో జాప్యం కారణంగా నాలుగు లేన్ల రహదారి పనులు మధ్యలో ఆగిపోయాయి, ఇప్పుడు రహదారి ప్రాణాంతకమైన గుంతలతో నిండిన ప్రమాదకరమైన ప్రాంతాల శ్రేణిగా మారింది. చాలా తరచుగా, లోతైన వంపుల వద్ద డ్రైవర్లను హెచ్చరించే సైన్ బోర్డులను ఏర్పాటు చేయడానికి అధికారులు చొరవ తీసుకోకపోవడంతో, రోడ్డు వెంబడి ఉన్న మళ్లింపులను కూడా గుర్తించడానికి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలు రోడ్లను మరింత దెబ్బతీస్తుండటంతో, ఈ రోడ్డు గుండా ప్రయాణించడం ప్రయాణికులకు బాధాకరమైన, వెన్నుపోటు పొడిచే మరియు కొన్నిసార్లు ప్రాణాంతకమైన అనుభవం. ఎన్.హెచ్-163 ఒక ముఖ్యమైన మార్గం. అందువల్ల రోజులో ఏ సమయంలోనైనా రోడ్డుపై భారీ ట్రాఫిక్ ఉంటుంది. దీనిని పరిగణనలోకి తీసుకుని, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్.హెచ్.ఏ.ఐ) (ఎన్.హెచ్-163 కింద 99 కిలోమీటర్లను నాలుగు లైన్ల నల్ల రహదారిగా మార్చే పనులను రూ. 1,905 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టింది. ఈ పనులకు 2016లో పునాది రాయి వేశారు.

అయితే, గడువు చాలా కాలం క్రితం ముగిసిందని వర్గాలు చెబుతున్నప్పటికీ, అధికారులు ఇంకా పనులు పూర్తి చేయలేదు. ఇదిలా ఉండగా గత 2రోజుల క్రితం రహదారికి అడ్డంకిగా మారిన ఎన్జిటి కేసు సమిసిపోయింది. దాంతో ఆశ ప్రభుత్వం వేగవంతం చేసింది.



## ఎమ్మెల్యేపై కాలే యాదయ్యపై దాడికి యత్నం

చేవెళ్ల మీర్జాగూడ బస్సు ప్రమాద ఘటన తెలిసి ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యకు నిరసనసెగ తగిలింది. రోడ్డు విస్తరణ ఎందుకు చేపట్టలేకపోయారని స్థానికులు ఆయన్ని నిలదీశారు.

ఘటన స్థలంలో ఉదయం స్థానికులు ఆందోళన చేపట్టారు. జాతీయ రహదారిపై ఇప్పటి దాక రోడ్డు విస్తరణ చేపట్టకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళనకు దిగారు. ముందే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేసి ఉంటే ఈ ప్రమాదాలు జరగకపోతుండేనంటూ ఎమ్మెల్యే యాదయ్యపై దాడికి యత్నించబోయారు. ఈ బీజాపూర్ హైవే రహదారిపై గతంలో పెద్ద ప్రమాదాలు జరిగిన సంఘటనలు కోకొల్లలు. ఆలూరు గేటు వద్ద జరిగిన లారీ ప్రమాదంతో పాటు ఈ రహదారిపై రోజుకొక్క ప్రమాదం జరుగుతూనే ఉంటుంది. ఈ ప్రమాదాలలో ఎంతోమంది కుటుంబాలలో విషాదం నింపిందని, వందలాదిమంది క్షతగాత్రులయ్యారని స్థానికులు ఆగ్రహంతో ఎమ్మెల్యే పై విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ యాదయ్యపై దాడికి యత్నించబోయారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఎమ్మెల్యే యాదయ్య వచ్చిన కారులో అలాగే వెళ్ళిపోయారు.

## కబళించిన మృత్యువు.. బస్సు ప్రమాదంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లు మృతి



ఈ దుర్ఘటనలో ఇప్పటి వరకూ 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. కొందరు తల్లిదండ్రులను కోల్పోగా.. మరికొందరు తమ పిల్లల్ని కోల్పోయారు. ఇక ఈ ఘటన ఓ కుటుంబంలో అంతులేని విషాదం నింపింది. ఒకే తల్లికి పుట్టిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు రోడ్డు ప్రమాదంలో మరణించారు.

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసం ఉండే ఎల్లయ్య గౌడ్‌కు ముగ్గురు కుమార్తెలు నందిని, సాయిప్రియ, తనూష ఉన్నారు. వారు హైదరాబాద్‌లో చదువుతున్నారు. ఇటీవలే బంధువులు పెళ్లి ఉండటంతో సొంతూరికి వచ్చారు. వేడుకలను ముగించుకొని నగరానికి పయనమయ్యారు. ముగ్గురూ ఇవాళ ఉదయం బస్సులో బయల్దేరారు. ఎంతో సంతోషంగా ఉన్న వారిని మృత్యువు కబళించింది. పెళ్లివేడుకలో సందడిగా గడిపిన అక్కాచెల్లెళ్లు ముగ్గురూ ఇవాళ విగత జీవులుగా మారారు. బస్సు ప్రమాదంలో స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో ముగ్గురు కుమార్తెలు మరణించడంతో తండ్రి ఎల్లయ్య కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## సీఎం రేవంత్ విచారం



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అధికారులు యుద్ధప్రాతిపదికన అక్కడికి చేరుకుని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. గాయపడిన వారం దరినీ వెంటనే హైదరాబాద్ కు తరలించి మెరుగైన చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని సీఎస్, డీజీపీలను సీఎం రేవంత్ ఆదేశించారు.

## ప్రమాదంపై చంద్రబాబు, లోకేశ్ తీవ్ర సంతాపం



అమరావతి, నేటిధాత్రి:
రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తమను కలచివేసిందన్నారు. ప్రమాదంపై స్పందిస్తూ... మృతులకు సంతాపం ప్రకటించారు. ఈ ప్రమాదం తీవ్రంగా కలిచివేసిందని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం, మంత్రి తెలిపారు. 'తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికుల మృతి తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు.

## చేవెళ్ల బస్సు ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం దిగ్భ్రాంతి




తెలంగాణ రాష్ట్రంలోని చేవెళ్ల వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ఆర్టీసీ బస్సును కంకర లారీ ఢీకొనడంతో 17 మంది మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## చేవెళ్ల బస్సు ప్రమాదంపై కేసీఆర్, కేటీఆర్ దిగ్భ్రాంతి




రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనలో 20 మంది మృతి చెందిన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంతమంది ప్రయాణికులు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం చాలా బాధాకరం అని తెలిపారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్, కేటీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## అనాథలుగా మారిన ఇద్దరు చిన్నారులు

చేవెళ్ల ఆర్టీసీ బస్సు ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు అనాథలయ్యారు. మీర్జాగూడ సమీపంలో ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొన్న ఘటనలో వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్‌కు చెందిన భార్యాభర్తలు బందప్ప, లక్ష్మీ మృతి చెందారు. వారి పిల్లలు భవానీ, శివలీల ప్రాణాలతో బయటపడ్డారు. ఘటనస్థలిలో నిర్జీవంగా పడివున్న తమ తల్లిదండ్రులను చూసుకుంటూ కన్నీరుమున్నీరుగా విలపించారు.





## హృదయ విదారక దృశ్యం

### 15 నెలల చిన్నారి సహా తల్లి మృతి

మృతుల్లో 15 నెలల చిన్నారి, ఆమె తల్లి కూడా ఉన్నారు. తల్లి తన ఒడిలో పాపను పట్టుకొని ఉండగానే ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారు. కంకరలో కూరుకుపోయిన ఆ తల్లీబిడ్డల మృతదేహాలను చూసిన స్థానికులు, తోటి ప్రయాణికులు కన్నీరు మున్నీరయ్యారు. అయ్యో దేవుడా.. ఏంటయ్యా ఈ ఘోరం అంటూ గుండెలు బాదుకున్నారు. చిన్నారిని కంకర కుప్ప నుంచి బయటకు తీసే దృశ్యాలను చూసి మనోవేదనకు గురయ్యారు.



నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



మంగళవారం 04-11-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 184 రూ॥ 6.00





# పాపం చిన్నారులు.. కుక్కల దాడికి బలౌతున్నారు!

## ఎంతో మంది తల్లిదండ్రులు కడుపుకోతను అనుభవిస్తున్నారు




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- కుక్కల మీద ఉన్న కనికరం.. పిల్లల మీద లేదా!?
- ఇంత దిక్కుమాలిన వ్యవస్థలో బతుకుతున్నామా?
- నిత్యం ఎక్కడో ఒకచోట కుక్క కరిచి అనే వార్తలు చూస్తూనే వున్నాం
- రేబిస్ బారిన పడి చనిపోతున్నారని వింటూనే వున్నాం
- కుక్కల దాడిలో చిన్న పిల్లలు చనిపోతున్నా పాలకులకు పట్టదా!
- జంతు ప్రేమికులారా జర ఆలోచించండి
- కుక్కల మీద వున్న ప్రేమ పిల్లల మీద లేదా!
- పిల్లల ప్రాణాలకన్నా కుక్కల ప్రాణమే ఎక్కువైపోయిందా!
- జంతు ప్రేమికుల ముసుగులో జనం ప్రాణాలతో చెలగాటమా!

హైదరాబాద్, నేటిధాత్రి:

సమాజమే మానవత్వమనే పదానికి అర్థాన్ని మార్చేస్తుంది. మానవత్వమనే పదానికే రంగులు మార్చుతుంది. అవును. ఇది ముమ్మాటికీ నిజం. ఒకప్పుడు మనిషిని కుక్క కరిస్తే వార్త కాదు. అనేవారు. మనిషే కుక్కను కరిస్తే వార్త అవుతుందని చెప్పుకునే వారు. ఎందుకంటే ఒకప్పుడు కుక్క కరిస్తే పెద్దగా పట్టించుకునే వారు కాదు. పల్లెల్లో ఏదో మంత్రం వేసే వాళ్లు. ప్రభుత్వాసుపత్రికి వెళ్తే బొడ్డుచుట్టూ ఇంజక్షన్లు ఇచ్చేవారు. తర్వాత మరింత అలాంటి అవసరం లేని ఖరీదైన వైద్యం కూడ అందుబాటులోకి వచ్చింది. అయితే ఓ ఇరవై ఏళ్ల క్రితం వరకు కుక్క కాటు అనే వార్త ఎప్పుడో వింటుండేది. ఎవరైనా ఇంట్లో పెంచుకుంటున్నారన్న విషయం తెలియక ఇంట్లోకి వెళ్తే కుక్క కరిచింది అని చెప్పడం విన్నాం. లేకపోతే పిచ్చి కుక్క కరిచింది అనే వార్తలు విన్నాం. కాని నిత్యం కుక్క కరిచిన వార్తలను కోకొల్లలుగా వినడం మాత్రం ఇటీవల బాగా పెరిగింది. ప్రతి ఏటా మన దేశంలో కుక్క కాటుకు గురై మరణిస్తున్న వారి సంఖ్య పది లక్షలు వుంటుందనే వార్త వింటుంటే గుండె గుబేల్‌మనక మానదు. ఇంతలా కుక్కల దాడిలో మనుషులు మరణిస్తుంటే పాలకులు ఏం చేస్తున్నారు. వ్యవస్థలు ఏం చేస్తున్నాయి. గ్రామాలలో పంచాయితీలు ఏం చేస్తున్నాయి. మున్సిపల్ శాఖ ఏం చేస్తుందనే ప్రశ్న అందరికీ టక్కున తెలుత్తుంది. ఈ వ్యవస్థలన్నీ పనిచేయాలనే అనుకుంటున్నాయి. కాని ఇటీవల మూగజీవాల మీద ప్రేమ కురిపించే వాళ్లు చాలా పెరిగిపోయారు. వాళ్లంతా ఎక్కడో వుండరు. సెల్ ఫోన్లో వుంటారు. కుక్కలను పట్టుకొని వెళ్తుంటే వాళ్లు తట్టుకోలేరు. కుక్కలకు ఏదైనా హాని జరిగితే వారి మనసు విలవిలలాడపోతుంది. అది కూడా కేవలం సెల్‌పోన్లో మాత్రమే...అవే వీధి కుక్కలు మనుషుల ప్రాణాలు తీస్తుంటే మాత్రం ఎవ్వరూ మాట్లాడరు. అయ్యో అని కూడా అనరు. కుక్క కనిపించినప్పుడు జాగ్రత్తగా వుండాలి కదా? అని నీతులు చెబుతారు. వీధుల్లో కుక్కలున్నాయని తెలిసినప్పుడు పిల్లలను బైటకు పంపకుండా జాగ్రత్తగా చూసుకోవాలని కదా! హితవులు పలుకుతున్నారు. అంతే కాని వీధుల్లో గుంంపులు గుంపులుగా పెరిగిపోతున్నా కుక్కలను నిర్మూలించండి అని మాత్రం అడిగే వాళ్లు లేకుండాపోయారు. ఎవరు ఎలా పోతే మాకేమిటి? అనే ఓ పిరికి బ్యాచ్ వుంటుంది. వారి వరకు వస్తే గాని అయ్యో అన్యాయమైపోయామే! అంటుంటారు. ఇక మరికొందరు జంతు ప్రేమికులు. వాళ్లకు మనుషులకన్నా జంతువులే ఎక్కువ. వారిలో మనుషులపై కనిపించని జాలి, దయ , కరుణ అన్నీ జంతువులపై మాత్రమే కురిపిస్తారు. ఇంట్లో పెంచుకునే కుక్కలను మాత్రం సొంత పిల్లలుగా చూసుకుంటారు. ఆ కుక్కలకు ఏమైనా అయితే మాత్రం విలవిలలాడిపోతున్నట్లు వీడియోలు చేసి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటారు. కన్న పిల్లలకన్నా కుక్కల మీద ప్రేమ కురిపిస్తూ వీడియోలు చేస్తుంటారు. అయితే ఇంట్లో పెంచుకునే హైబ్రీడ్ కుక్కపిల్లలకు అన్ని రకాల వ్యాక్సిన్‌లు వేయిస్తారు. వాటికి స్నానం చేయిస్తారు. కొంత శుభ్రత తీసుకుంటారు. మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. మనం వేసుకునే చెప్పులు, కుక్కలు ఇంటి ముందే వుండాలన్నారు. కాని అదేంటో ఇప్పుడు చెప్పులు కూడా ఇంట్లో వాడుతున్నారు. బైట వుండాల్సిన కుక్కలను ఇంట్లో పెట్టుకుంటున్నారు. అయితే ఇలాంటి వాళ్లకు వీధి కుక్కలంటే ప్రేమ ఏమీ వుండదు. కాని కుక్క అనగానే వారిలో ప్రేమ పొంగిపోయినట్లు నటిస్తుంటారు. డిల్లీ నుంచి గల్లీ వరకు నిత్యం ఎంతో మంది చిన్నారులు కుక్కల దాడిలో చనిపోతున్నారు. గాయాల పాలౌతున్నారు. రేబిస్ వ్యాధి బారిన పడి భయంకరమైన చావును చూస్తున్నారు. అభం శుభం తెలియని పిల్లలు కూడా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొని నరకం చూస్తూ చనిపోతుంటే కూడా కొంత మందికి పాపం అనిపించడం లేదు. వాళ్లే జంతు ప్రేమికులు. వారి మానవత్వం మనుషుల మీద కాన్న కుక్కల మీద ఎక్కువౌతోంది. ఇది మానవత్వం మంట కలవడం కాదా? మనుషుల మీద మనుషులే విషం నింపుకోవడం కాదా? ఒక కాకిని కొడితే వంద కాకులొస్తాయి. గాయి గాయి చేస్తాయి. కొట్టిన వ్యక్తిని వెంటాడుతాయి. వేదిస్తాయి. ఇంట్లో నుంచి బైటకు రాకుండా చిత్ర వధ చేస్తాయి. ఒక కోతిని కొడితే నాలుగు కోతులు మీదకు వస్తాయి. కాని ఒక వ్యక్తిని ఎవరైనా కొడుతుంటే చూస్తూ వుండిపోతారు. గతంలో ఇలా చూస్తూ పోయే వారు. కాని ఇప్పుడు సెల్‌పోన్లో చిత్రీకరిస్తున్నారు. తాజాగా పిల్లలు కుక్కల దాడికి గురైన సందర్భంలో సిసి టివీలలో రికార్డు అయ్యే వీడియోలు కొన్ని అయితే, వాటిని షూట్ చేసి పోస్టు చేస్తున్న వారి సంఖ్య కూడా పెరుగుతూనే వుంది. ఇటీవల కర్నూల్‌లో బస్సు తగలబడిపోతుంటే, బస్సు అద్దాలు పగలగొట్టాల్సిన వాళ్లు వీడియోలు తీశారని కూడా అంటున్నారు. ఇలాంటివి చూస్తుంటే, వింటుంటే మనం మనుషు లమేనా అనిపించకమానదు. నిజం చెప్పాలంటే అసలు మనం మనుషు లమే కాదు. అభం శుభం తెలియని పసిపిల్లలను కుక్కలు మీద పడి కరుస్తూ, పీక్కు తింటున్నాయి. అవి మూగ జీవాలు కాదు. కోరలున్న జంతువులు. కొరికి కొరికి చంపుకుతినే జంతువులు. సాదు స్వభావంలో వున్న రాక్షస జాతి జంతువు. దాని మీద జాలి చూపిస్తూ పోతే జనం ప్రాణాలను అరిచేతిలో పెట్టుకోవాల్సి బతకాల్సి వచ్చే ప్రమాదం లేకపోలేదు. కన్న తల్లిదండ్రుల మీద ప్రేమ లేని వాళ్లు కూడా జంతు ప్రేమికులౌతుం టారు. కన్నతల్లికి అన్నం పెట్టని వాళ్లు కూడా కుక్కల కోసం తల్లడిల్లిపోతున్నట్లు నటిస్తున్నారు. ఇలాంటి వాళ్లు దేశానికి ఎంతో ప్రమాదకరం. ఆఖరుకు సుప్రిం కోర్టు తీర్పును కూడా తప్పు పట్టే స్థాయికి చేరుకున్నారు. అలాంటి పిచ్చి ప్రేమికుల గురించి ఆలోచించ కుండా పాలకలు కఠినంగా వ్యవహ రించాలి. వీది కుక్కల నిర్మూలన చేపట్టాలి. గతంలో ఇలా కుక్కలు పెరిగిన సందర్భాలలో గ్రామ పంచా యితీ నుంచి మొదలు మున్సిపాలిటీల వరకు కుక్కలను పట్టుకెళ్లి చంపి, పూడ్చిపెట్టేవారు. అలా కుక్కల బెడత తీర్చేవాళ్లు. ఇప్పుడు ఆ పనిని వదిలేస్తున్నారు. జంతు ప్రేమికులకు భయపడి ప్రజల ప్రాణాల మీదకు వస్తున్నా ప్రభుత్వాలు చోద్యం చూడడం కూడాసరైంది కాదు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




“నేటిధాత్రి” 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది “అక్షరం”

“నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో “20 మైలు రాళ్లు ” దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ “21 వ వసంతం” లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

“నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



మీ కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈవో, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444


మీ కట్టా రాఘవేందర్ రావ్
సీఈవో, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి

నిష్పక్షపాత వార్తల నిజరూపం

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 04-11-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 184 రూ॥ 6.00



21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి

# 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....



మీ

కట్టా శివ సుబ్రహ్మణ్యం

సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా

8520007444



వసంతాల అక్షరోద్యమం



మీ

కట్టా రాఘవేందర్ రావ్

సీఈఓ నేటిధాత్రి దినపత్రిక

9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03

Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులపై సీఎం రేవంత్‌రెడ్డి

# స్పెషల్ ఫోకస్

## రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్బిసి పడావు





- పదేళ్లలో పనులు చేయలేకపోయిన కేసీఆర్
- కమీషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ
- ఇప్పుడేమో హరీష్ రావు అవాకులుచవాకులు
- ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం
- టన్నెల్ నిర్మాణపనులపై సీఎం రేవంత్ పరిశీలన

ఎస్ఎల్బీసీ టన్నెల్ సర్వే పనుల పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగానే ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను చేపట్టేందుకు అత్యంత కీలకమైన ఏరియల్ ఎలక్ట్రోమాగ్నెటిక్ సర్వేని ఈరోజు(సోమవారం) నుంచి ప్రారంభించనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. తొలిరోజు సర్వేను స్వయంగా పరిశీలించేందుకు ముఖ్యమంత్రి బేగంపేట నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్దకి బయలుదేరారు. సీఎం వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉన్నారు.
ముందుగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం మన్నెవారిపల్లికి సీఎం, మంత్రులు చేరుకుంటారు. అక్కడ హెలీ మాగ్నెటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్‌ని.. అందులో ఉన్న అధునాతన పరికరాలను ముఖ్యమంత్రి, మంత్రులు పరిశీలిస్తారు. అక్కడే సర్వే హెలికాప్టర్‌కి జెండా ఊపి టేకాఫ్ సిగ్నల్ ఇస్తారు ముఖ్యమంత్రి. మన్నెవారిపల్లె సమీపంలో ఎస్ఎల్బీసీ అవుట్ లెట్ వైపు నుంచి ఈ సర్వేని ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులున్న హెలికాప్టర్ కూడా సర్వే హెలికాప్టర్‌తో పాటు బయలుదేరి సమాంతరంగా కొన్ని కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించనుంది. ఏరియల్ వ్యూ నుంచే సర్వే చేస్తున్న విధానాన్ని ముఖ్యమంత్రి, మంత్రులు పరిశీలిస్తారు. ఎన్‌జీఆర్ఐ ఆధ్వర్యంలో ఈ హెలిబోర్న్ మాగ్నెటిక్ సర్వే జరుగనుంది. హెలికాప్టర్‌కు అమర్చిన స్పెషల్ ట్రాన్స్‌మీటర్‌తో ఈ సర్వేని చేపట్టనున్నారు. అలాగే, భూమిలో 1000 మీటర్ల లోతు వరకు జియోలాజికల్ డేటాను సేకరిస్తారు. భూమి లోపల ఉండే షీర్‌జోన్లు, నీటి ప్రవాహాలని గుర్తించేందుకు ఇది హైటెక్ సర్వే పద్ధతి అని అధికారులు చెబుతున్నారు.

హైదరాబాద్,నేటిధాత్రి:
రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు )ను పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నెవారిపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు.
గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమీషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్ఎల్బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.
30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్బీసీ టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఈ దేశంలోనే తొలిసారిగా ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు టన్నెల్ బోర్ మిషన్‌ని ఉపయోగించారని వివరించారు. 2014 వరకు కిలోమీటరు వరకు టన్నెల్ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేసీఆర్ హయాంలోని పదేళ్లలో పది కిలోమీటర్ల వరకు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళ్లు తీసుకెళ్లాలనుకుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు సీఎం రేవంత్‌రెడ్డి.
ప్రపంచంలో 40 కిలోమీటర్ల టన్నెల్ ఎక్కడా లేదని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు ఆ రికార్డు దక్కుతుందని ఉద్ఘాటించారు. ఆనాడు రూ.2 వేల కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేదని స్పష్టం చేశారు. ఇప్పుడు పెరిగిన అంచనాలతో రూ.4600 కోట్ల మేర ఖర్చవుతోందని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడమే కాదని.. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పదేళ్లలో రూ.1.86 లక్షల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారని ఫైర్ అయ్యారు. అందులో రూ.1.5 లక్షల కోట్లు కాళేశ్వరం కోసమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కృష్ణాలో తెలంగాణ వాటాని మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతోందని చెప్పుకొచ్చారు. 299 టీఎంసీలు చాలని ఆనాడు హరీశ్‌రావు సంతకం పెట్టి వచ్చారని ధ్వజమెత్తారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.



తెలంగాణ వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్‌లో ఈ విషయంపై తాము వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నామని వివరించారు. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రాజెక్టు దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టామని తెలిపారు. అయితే, ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



ఎం వద్దిరాజు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తదితర ప్రముఖులతో కలిసి

## కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఖట్టర్ తో భేటీ

హైదరాబాద్,నేటిధాత్రి:
బీదర్ - మహేశ్వరం 765 KV పవర్ గ్రిడ్ వల్ల నష్టపోతున్న తమకు న్యాయం చేయాల్సిందిగా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన రైతులు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను విజ్ఞప్తి చేశారు. బీదర్ - మహేశ్వరం 765 KV పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న హై టెన్షన్ విద్యుత్ వలయాల కారణంగా తమ పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నది,దీన్ని నివారించి జరుగుతున్న అన్యాయాన్ని వెంటనే సరిదిద్దాలంటూ మంత్రిని కోరారు.భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు సూచన మేరకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ల ఆధ్వర్యాన బాధిత రైతులు పలువురు ఢిల్లీలోని శ్రమశక్తి భవన్ లో సోమవారం మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.765KV బీదర్ - మహేశ్వరం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ విద్యుత్ లైన్ ఏర్పాటు వల్ల తమకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,పిప్పల వెంకటేష్,కడారి రామకృష్ణ,గూడూరు పెంటారెడ్డి, గూద పర్వతాలు, జెల్ల శివరామకృష్ణ, క్యామ సత్యం తదితరులు మంత్రి ఖట్టర్ కు వివరించారు.ఈ గ్రిడ్ ఏర్పాటు కారణంగా రైతులకు కష్టం కలుగకుండా,నష్టం జరుగకుండా చూడాలని, వారికి న్యాయం చేయాల్సిందిగా ఎంపీ రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లు కేంద్ర మంత్రి ఖట్టర్ ను కోరారు.రవిచంద్ర, జైపాల్ యాదవ్, రైతులు తన దృష్టికి తెచ్చిన విషయాలను సావధానంగా విన్న మంత్రి సానుకూలంగా స్పందిస్తూ,ఉన్నతాధికారులతో సమీక్షిస్తానని బదులిచ్చారు.ఈ సందర్భంగా వారు మంత్రి ఖట్టర్ ను శాలువాతో సత్కరించారు.



## దయనీయంగా పత్తిరైతుల పరిస్థితి

- తేమ పేరుతో మోసం చేస్తున్నారు
- జిల్లా పర్యటనలో కవిత విమర్శలు



హైదరాబాద్,నేటిధాత్రి:
రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని.. తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వేరే దిక్కు లేక రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఉండి కూడా రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారం ఆపేసి రైతుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కవిత జాగృతి జనం బాట కార్యక్రమం ఆదిలాబాద్‌కు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ ఆమె ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ మేరకు కవితకు సంప్రదాయ వాయిద్యాలు, గుస్సాడీ నృత్యాలతో ఆదివాసీలు, తెలంగాణ జాగృతి నాయకులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలో ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె ఆదివాసీల, రైతుల సమస్యలపై మాట్లాడారు.

## తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు ఉంటాయి



తంగళ్ళపల్లి నేటిధాత్రి:
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో. తంగళ్ళపల్లి పోలీస్ ఆధ్వర్యంలో. డ్రంక్ అండ్ డ్రైవ్. చేస్తూ పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మండల కేంద్రంలో. స్థానిక పోలీస్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్. చెక్ చేస్తూ వాహనాలు తనిఖీ చేయడం జరిగిందని. ఎవరైనా. తాగి వాహనాలు నడిపించినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటూ. కోర్టుకు పంపించడం జరుగుతుందని. అలాగే వాహనదారులు. రోడ్డు నియమా నిబంధనలు కచ్చితంగా పాటించాలని హెల్మెట్ లేని ప్రయాణం చేయకూడదని. అన్ని కాగితాలు సక్రమంగా ఉంచుకోవాలని. తాగి డ్రైవింగ్ చేయడం తప్పు అని. ఇతరులకు హాని కలిగించకుండా. తగిన జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలు నడిపించుకుని. ఇలాంటి ప్రమాదాలకు గురి కాకుండా. తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి డ్రంక్ అండ్ డ్రైవ్. కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల పోలీసులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లలతో సిసిఐ నిబంధనలు మార్చాలి

### కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు లేఖ



హైదరాబాద్, నేటిధాత్రి:
పత్తి కొనుగోళ్లలో సీసీఐ విధించిన నిబంధనలు మార్చాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేయాలన్న సీసీఐ కొత్త నిబంధన నేపథ్యంలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్, సీసీఐ సీఎండీ లలిత్‌కుమార్ గుప్తాకు లేఖ రాశారు. సాధారణంగా ఇప్పటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేస్తుండగా.. ఎకరాకు 11.74 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడులు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ల నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ఇచ్చిందని ఆ లేఖలో ప్రస్తావించారు. ఈ ఏడాది అధిక వర్షాల వల్ల పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో సీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధన పత్తి రైతులకు నష్టం చేసేలా ఉంది. తేమ శాతం విషయంలో 20శాతం వరకు ఉన్నా సరే పత్తి పంట సీసీఐ కొనుగోలు చేయాలి. కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన లేకపోవడం వల్ల కూడా పత్తి రైతులకు ఇబ్బందులు తలెత్తాయి. రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని 7 క్వింటాళ్ల నిబంధన ఎత్తి వేసి పాత పద్ధతిలో పత్తి కొనుగోళ్లు చేయాలి. జిన్నింగ్ మిల్లర్ల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని మంత్రి తుమ్మల కేంద్రానికి రాసిన లేఖలో పేర్కొన్నారు.



## వివాహా విందు వేడుకల్లో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్

జహీరాబాద్, నేటిధాత్రి:
జహీరాబాద్ పస్తాపూర్ గ్రామంలోని యస్.వి కన్వెన్షన్ లో జరిగిన న్యాలకల్ మండల రిపోర్టర్ సిద్దు మేనల్లుడి వివాహా విందు వేడుకల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ వివాహా వేడుకల్లో మాజీ సర్పంచ్ బస్వరాజ్ పాటిల్, శికారి గోపాల్,బసంత్ పాటిల్, చెంగల్ జైపాల్,నాగేష్ పాటిల్, మాణిక్ పాటిల్,పవన్ రాథోడ్, బి.దిలీప్,మేఘనాథ్, తదితరులు పాల్గొన్నారు

## గంజాయి ముఠా పట్టివేత

### ద్విచక్రవాహనాలు తనిఖీలో పట్టుబడ్డ ముఠా



మహబూబ్‌నగర్, నేటిధాత్రి:
దాడులు చేస్తున్నా గంజాయి తరలింపు ఆగడం లేదు. వరుసగా పలు జిల్లాల్లో గంజాయి రవాణా సాగుతూనే ఉంది. తాజాగా నారాయణపేట జిల్లాలో అంతరాష్ట్ర గంజాయి ముఠా పట్టుబడింది. ఈ ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నారాయణపేట జిల్లా ఎస్పీ వెల్లడించారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ వినీత్ మీడియాకువివరించారు. కృష్ణ మండల పోలీసులు కున్సి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు ద్విచక్రవాహనాలపై అనుమానాస్పదంగా వెళ్తున్న వారిని తనిఖీ చేశారు. వారి వద్ద నుంచి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారిని ఇచ్చిన సమాచారంతో కృష్ణ మండలం రైల్వేస్టేషన్‌లో మరో 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా చేస్తున్న వారితో పాటు ఓ మహిళ, మరో తొమ్మిది మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో గంజాయి విక్రయిస్తున్న వారు, సేవిస్తున్న వారు ఉన్నారన్నారు. వారందరూ తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన వారిగా గుర్తించినట్లు చెప్పారు. ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లు, తీసుకున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. గంజాయి వాడినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రోడ్లు బాగోలేకపోవడం వల్ల యాక్సిడెంట్ జరగదు

### చేవెళ్ల బస్సు ప్రమాదంపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు




హైదరాబాద్,నేటిధాత్రి:
చేవెళ్ల బస్సు యాక్సిడెంట్‌పై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. రోడ్లు బాగోలేకపోవడం వల్లనో.. కాంగ్రెస్ పనిచేయకపోవడం వల్లనో యాక్సిడెంట్ జరగదని తెలిపారు. ఇది రెగ్యులర్‌గా జరిగిన యాక్సిడెంట్ మాత్రమే అని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓఆర్ఆర్‌పై యాక్సిడెంట్లు జరిగి చనిపోలేదా అని ప్రశ్నించారు.
హైదరాబాద్ గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మల్లు రవి మాట్లాడుతూ.. చేవెళ్లలో బస్సు యాక్సిడెంట్ జరిగి 19 మంది మరణించడం దురదృష్టకరమని మల్లు రవి అన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్లు బాగోలేకపోవడం వల్ల, కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయకపోవడం వల్ల ఈ యాక్సిడెంట్ జరిగిందని అంటున్నారని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఔటర్ రింగ్ రోడ్డు ఎంతో బాగుంది.. అయినా ఓఆర్ఆర్ మీద ఎన్ని యాక్సిడెంట్లు జరిగాయని ప్రశ్నించారు. రోడ్డు మంచిగుందా.. మంచిగ లేదా అని దానివల్ల యాక్సిడెంట్లు జరగవని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో యాక్సిడెంట్లు జరిగి చాలామంది చనిపోయారు.. మా ప్రభుత్వంలోనూ చనిపోయారని అన్నారు. దీన్ని సమర్థించడం లేదని.. జరగకుండా ఉండాలని అనుకుంటానని వివరించారు. కానీ ఈ చావులను రాజకీయాలకు ఉపయోగించవద్దని విజ్ఞప్తి చేశారు. ఇది రెగ్యులర్‌గా జరిగిన యాక్సిడెంట్ మాత్రమే అని స్పష్టం చేశారు.
ఎన్ని గారడీ విద్యలు చేసినా, మాయమాటలు చెప్పినా ప్రజలు మోసపోరని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. వాస్తవంగా ఏం జరుగుతుందో దాని ప్రకారమే ఓట్లు వేస్తారని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

▸▸ బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి



**పరకాల, నేటిధాత్రి:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశిస్తూ ఓటర్ల ను బెదిరించే విధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడిపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని,భారత దేశ సైన్యం పట్ల అగౌరవంగా మాట్లాడడం వారి ధైర్య సాహసాలను కించ పరిచే విధంగా నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని బీజేపీ పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి డిమాండ్ చేశారు.ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దాలను 100 రోజుల్లో పూర్తి చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న అమలు చేయకుండా ప్రజల విశ్వాసం కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని తెలిపారు.బిజెపి పార్టీ అభ్యర్థికి ప్రజాదరణ మెండుగా ఉన్నందున జీర్ణించుకోలేక పోతున్నారని ఆపరేషన్ సింధూర్ పై బిజెపి పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే విధంగా మాట్లాడడం సరికాదన్నారు.భారత జవాన్ల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్



**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈసందర్భంగా మండల అధ్యక్షులు మోడీ రవీందర్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, ఒక బాధ్యత గల పదవిలో ఉండి కేంద్ర బలగాలను అవమానించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏంటో తెలపాలన్నారు. ప్రపంచ దేశాలు మెచ్చుకుంటే, ఐక్య రాజ్య సమితిలో పాకిస్థాన్ బతిలాడుకుంటే ఆపరేషన్ సింధూర్ కేంద్రంలోని నరేంద్రమోదీ అపారని, అటువంటి విధానాలను, కేంద్ర బలగాలను అవమానించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద దేశద్రోహం కేసు నమోదు చేయాలని కోరారు. ఆర్మీ బలగాలకు, కేంద్ర ప్రభుత్వానికి, దేశ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, పురేళ్ళ శ్రీకాంత్ గౌడ్, యువ మోర్చా మండల అధ్యక్షులు దురుశెట్టి రమేష్, దళిత మోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్, మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మామిడిపెల్లి చైతన్య, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, ఐటి సెల్ మండల కన్వీనర్ మాడిశెట్టి జయంత్, సీనియర్ నాయకులు కట్ట రవీందర్, బద్ధం లక్ష్మారెడ్డి, మాదం శివ, బొజ్జ తిరుపతి, శేవెళ్ల అక్షయ్, సూదగోని మహేష్ గౌడ్, మామిడిపెల్లి రమేష్, మండల ఐటి సెల్ కోకన్వీనర్ మూల వంశీ, చేనేత సెల్ కన్వీనర్ వేముల రమేష్, బూత్ కమిటీ అధ్యక్షులు ఉత్తేం కనుకరాజు, దైవల తిరుపతి గౌడ్, బుర్ర శ్రీధర్, మడికంటి శేఖర్, భూస మధు, ఉత్తేం సాయి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ

▸▸ ఆటపాటలు, డప్పు వాయిద్యాలతో సంబరాలు



**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండల కేంద్రం లోని కొప్పుల గ్రామంలో అంగరంగ వైభవంగా చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం జరిగింది. విగ్రహ దాత వైనాల రాజు వారి స్నేహితుల ఆధ్వర్యంలో మహోత్స వాలు ఘనంగా నిర్వహించారు భూమికోసం ముక్తి కోసం ఉద్య మం చేసిన వీర వనితను స్మరించుకుంటూ సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రత్యేక అతిథిగా విమలక్క మాట్లాడు తూ తెలంగాణ రైతాంగసాయు ధ పోరాట ఉద్యమ



స్ఫూర్తితో అమరనా మంగా నిలిచిన మహిళ నాయకురాలు మహి ళా శక్తిని చాటిన జన జాగృతి ధీరవనిత ఉత్పత్తి కులాలకు ఊపిరి ఊదిన పీడిత ప్రజల విముక్తికై పిడికిలి ఎత్తిన నిప్పు కనిక వీర నారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. వంగాల నారా యణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తెగువను పోరాట పటిమను ప్రపంచానికి చాకలి ఐలమ్మ స్పందించు కుందాం వారు చూపిన బాటలో యువ త నడవాలి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం, చాకలి ఐలమ్మ అంద రికీ స్ఫూర్తి అని కొనియాడారు ఈ కార్యక్ర మంలో ముఖ్యఅ తిథిగా యాదగిరి తెలంగాణ విశ్వవి ద్యాలయం, ప్రత్యేక అతిథి విమలక్క అరుణోదయ సాంస్కృతిక మండలి, మల్లేశం రవికుమార్ సీతారాములు వంగాల రామ– నారాయణరెడ్డి అలువాల రాజేందర్ ,శ్రీధర్, వైనాల రాజేందర్ (రాజు), పసునూటి రాజయ్య,కుల పెద్దలు అలువాలయాదగిరి, కొమురయ్య, కుమారస్వామి, శంకర్, రజక సంఘం అధ్యక్షులు మునుకుంట్ల రవి, కృష్ణమూర్తి,రజక యువసేన పైండ్ల మహేష్ కొమురాజు శ్రీకాంత్, బాసని సీతారాము లు, మామిడి అశోక్ , బగ్గి రమేష్, మంద నరేష్ ,అన్ని పార్టీల నాయ కులు, అన్ని కులాల సంఘ నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు

# సదరు ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

▸▸ డా. సిద్దం.ఉజ్వల్‌రెడ్డి



**జహీరాబాద్, నేటిధాత్రి:**
జహీరాబాద్ పట్టణంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదరు ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్‌రెడ్డి పాల్గొన్నారు. వారికి యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఉజ్వల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది జహీరాబాద్ పట్టణంలో యాదవ సోదరులు సదరు ఉత్సవాలు నిర్వహించడం ఆనందదాయకమన్నారు. సదర్ ఉత్సవాలు మన సాంస్కృతిక వైభవానికి, ప్రజల ఐక్యతకు ప్రతీక అన్నారు. ఈ ఉత్సవాలు మన సంప్రదాయాలను, సాంస్కృతిక విలువలను తరతరాలకు చేరుస్తాయన్నారు.అనంతరం దున్నపోతుల ప్రదర్శనను వీక్షించి,నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి,యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ నథానెయల్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,ఇమామ్ పటేల్, అరుణ్‌కుమార్, పాండు యాదవ్, సాయి యాదవ్, పవన్ యాదవ్ మరియు యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న అయ్యప్పస్వామి మలాదారులు

▸▸ ఒక్కరోజే 86 మంది అయ్యప్పస్వామి దీక్షా



**నర్సంపేట, నేటిధాత్రి:**
వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి దీక్షా చెప్పట్టే మాలాదారులు రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్నది.కార్తీక సోమవారం ఒక్కరోజే 86 మంది స్వాములు అయ్యప్పదీక్షా చేపట్టారు.ఐతే అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా,అధ్యక్షుడు సైపా సురేష్ ఆధ్వర్యంలో దేవాలయ సిల్వర్ జూబ్లీ మహోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు.మాలధారణ చేపట్టిన స్వాములకు దీక్షా నియమాలను దేవాలయ ప్రధాన అర్చకులు దేవేష్ మిశ్రా వివరించారు.

▸▸ ఈ నెల 5 న కార్తీక పౌర్ణమి వేడుకలు,పడిపూజ,సామూహిక సత్యనారాయణ వ్రతం



శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ మండల పూజల మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అయ్యప్పస్వామి దేవాలయ సేవా చారిటబుల్ ట్రస్ట చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల 5 కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం చేపడుతున్నామని పేర్కొన్నారు.అదే రోజు కార్తీక దీపోత్సవం,అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ కార్యక్రమం చేపడుతున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు సైపా సురేష్ తెలిపారు.

# ఉర్సు దర్గా ప్రాంతంలో పూలే విగ్రహ స్థలం కబ్జా ప్రయత్నం

▸▸ పూలే విగ్రహ స్థలంలో వెలసిన డబ్బా..! కబ్జాదారుడికి వెనకున్న "హస్తం" ఎవరిది..?

▸▸ బీసీ వర్గాల నాయకుడి విగ్రహ స్థలాన్ని కబ్జా చేయడం సమంజసమా?




**వరంగల్, నేటిధాత్రి:**
ఉర్సు దర్గా ప్రాంతంలో జ్యోతిబా పూలే దంపతుల కాంస్య విగ్రహాల నిర్మాణం జరగాల్సిన స్థలం వివాదాస్పదంగా మారింది. ఈ విగ్రహ నిర్మాణం కోసం సిమెంట్ బ్రిక్స్, అవసరమైన సామగ్రి ఇప్పటికే సిద్ధంగా ఉండగా, రాత్రికి రాత్రే ఆ స్థలంలో "ఓ వర్గానికి" చెందిన వ్యక్తి డబ్బా కొట్టు ఏర్పాటు చేయడం సంచలనంగా మారింది.గతంలో ఇక్కడ ఉన్న విగ్రహం కూలగొట్టిన దుండగుడు. అదే స్థానంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడానికి మాజీ ఎమ్మెల్యే ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. అయితే విగ్రహ నిర్మాణ ప్రణాళికకు ఈ చర్య పెద్ద ఆటంకం కలిగించే అవకాశముంది.ఈ ఘటనపై స్థానిక బీసీ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "సామాజికవాద పితామహుడు జ్యోతిబా పూలే జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేయాలనుకుంటున్న స్థలాన్ని కబ్జా చేయడం సిగ్గుచేటు చర్య"గా పేర్కొన్నాయి.విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకునే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశాయి.ఇక మున్సిపల్ అధికారులు, స్థానిక మిల్స్ కాలనీ పోలీసులు ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. స్థలం కబ్జా ప్రయత్నం మధ్య పూలే విగ్రహ నిర్మాణం కొనసాగుతుందా లేదా అనే ప్రశ్న ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తుకే ఓటేద్దాం!

▸▸ రహ్మత్ నగర్ డివిజన్ శ్రీ రామ్ నాగర్ లో ఇంటింటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు

▸▸ మాగంటి సునీత గోపినాథ్ గారిని గెలిపిద్దాం!



**జహీరాబాద్, నేటిధాత్రి:**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ తో కలిసి రహమత్ నగర్ డివిజన్ గడప గడప తిరుగుతూ బి.ఆర్.ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గంగ నగర్ 110,151, బూత్ లలో ప్రచారం



నిర్వహించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ ముర్తజా నియోజకవర్గ సీనియర్ నాయకులు బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న షేక్ ఫరీద్ మరియు షేక్ సోహెల్ నాయకులు

▸▸ మాగంటి సునీత గోపీనాథ్ ని అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి



**జహీరాబాద్, నేటిధాత్రి:**
జహీరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ నాయకులు ఇంటింటి ప్రచారంలో పాల్గొని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లను కోరారు. బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ ఫరీద్ తో కలిసి ఝరాసంగం మండల తుమ్మన్ పల్లి గ్రామ మైనారిటీ సీనియర్ నాయకులు షేక్ సోహెల్ బీఆర్ఎస్ దే విజయం ఖాయమని జూబ్లీహిల్స్ – ఉపఎన్నికలో గులాబీకే 100% విజయావకాశాలు..కారుతో పోటీపడి గెలవడం కాంగ్రెస్ కు అసాధ్యం..45 రోజుల సర్వే లో 55.2శాతం ప్రజా మద్దతు బెదిరింపు రాజకీయాలకు భయపడే లేదు – మీ నకిలీ వాగ్దానాలు,దబాయింపులకు జూబ్లీహిల్స్ ఓటమితో ముగింపు..2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ? : టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించి, అభివృద్ధిలో పాలి భాగస్తులు కావాలని ఓటర్లను కోరారు. వారితోపాటు శశివర్ధన్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు,

# తల్లి జ్ఞాపకార్థం సిమెంట్ బెంచీల వితరణ



**జహీరాబాద్, నేటిధాత్రి:**
ఝరాసంగం బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, జూనే గావ్ మాజీ ఎంపీటీసీ విజేందర్ రెడ్డి బుధ వారం మండలంలో పలు గ్రామాల్లో ప్రజ ల సౌకర్యార్థం సిమెంట్ బెంచీలను అందజేశారు. ఝరాసంగం, బొప్పాన్ పల్లి, నర్సాపూర్ గ్రామాల్లోని పలు వీధుల్లో ప్రజ లు కూర్చునేందుకు ఈ బెంచీలను ఏర్పా టు చేశారు. తన తల్లి మాణెమ్మ జ్ఞాపకార్థం బెంచీలను ఏర్పాటు చేసినట్లు విజేం దర్ రెడ్డి తెలిపారు.

# రామా థియేటర్ ఎదురుగా నీళ్ళ పైపులు లీకేజీ



**వనపర్తి, నేటిధాత్రి:**
వనపర్తి పట్టణంలో శ్రీ రామ టాకీస్ ఎదురుగా మిషన్ భగీరథ పైప్ లైన్ కు సంబంధించి నీళ్ల పైపులు లీకేజీ కావడంవల్ల నీళ్లు రోడ్డుపై వృధాగా పోతున్నాయి . నీళ్ల పైపులు లీకేజీ వల్ల మురికినీరు మిషన్ భగీరథ పైపులోకి వెళ్లి కలుషితం అయ్యే ప్రమాదం ఉన్నదని ప్రజలు తెలిపారు . వెంటనే మున్సిపల్ కమిషనర్ స్పందించి తనిఖీ చేసి నీళ్ల పైపులను మున్సిపల్ సిబ్బందితో రిపేరు చేయించాలని ప్రజల కోరుతున్నారు . మురికి నీరు పైపులోకి వెళ్లడం వల్ల నివాస గృహాల ప్రజలు నీళ్లు తాగడం వల్ల మలేరియా డెంగీ ఇతర రోగాలు జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వెంటనే నల్ల పైపులు సరి చేయించాలని ప్రజలు కోరుతున్నారు

# జోరుగా సాగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం



**జహీరాబాద్, నేటిధాత్రి:**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడ డివిజన్ లో లక్ష్మీనరసింహ నగర్ (L.N )డోర్ టు డోర్ ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి మరియు మహబూబ్ నగర్ జిల్లా మూడ చైర్మన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ పాల్గొని ప్రజలకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారికి ఓటు వేసి గెలిపించాలని ఓట్లరను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్, మహబూబ్ నగర్ జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ ఫయాజ్, టీం పట్వారీ శశిధర్, బి. రాజేష్ యాదవ్, ప్రేమ్, కలముద్దీన్, వెంకటమ్మ, పద్మమ్మ, రాజేష్, చిన్ను, హానీబ్, హనీఫ్, అతిఫ్, మన్సూర్, నద్దు మరియు బూత్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాజ్‌పల్లి వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మల్లాపూర్, నేటిధాత్రి:**
కొత్త ధాం రాజ్ పల్లి గ్రామంలో పాక్స్ ఆద్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పలత నర్సయ్య,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణ రావు లు కలిసి ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి,పాక్స్ సీఈవో భూమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం రాధ సుధాకర్ రెడ్డి ,పాక్స్ డైరెక్టర్ నారాయణ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్దం. నర్స రెడ్డి, నిగ రవి,ఏలేటి లింగా రెడ్డి,ఉత్కం.హన్మంతు,రోండ్ల.రాజ రెడ్డి, పతకాల.కిరణ్,సురేష్,ఎల్లా రెడ్డి,నత్తి రాం తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో డిఎల్ పిఓ కార్యాలయం ఏర్పాటుకు మోక్షం ఎప్పుడో..

**జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి**



**జహీరాబాద్, నేటిధాత్రి:**

జహీరాబాద్ ను రెవెన్యూ డివిజన్ గా మార్చాలని అన్ని రాజకీయ పక్షాలు,యువజన సంఘాలు,కుల సంఘాలు, ప్రజలు అఖిల పక్షంగా ఏర్పడి నిరసనదీక్షలు,నిరాహార దీక్షలు,ఆందోళనలు చేయడం జరిగింది ప్రజల ఆందోళనలకు ప్రభుత్వం తలొగ్గి ఆనాడు జహీరాబాద్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడం జరిగింది జహీరాబాద్ గా మారిన తర్వాత ఆర్డీఓ కార్యాలయం, డీఎస్పీ కార్యాలయం మాత్రమే ఇక్కడ ఏర్పాటు చేసారు డివిజన్ ఏర్పడి సుమారు 10 సంవత్సరాలు అవుతున్న ఇంకా కొన్ని డివిజన్ స్థాయి కార్యాలయాలు రాలేదు ఇంకా జిల్లా కేంద్రం సంగారెడ్డిలో నే కొనసాగుతున్నాయి,అందులో ముఖ్యంగా డీఎల్ పీవో కలదు.ఇది డివిజన్ స్థాయి కార్యాలయం జిల్లా కేంద్రం నుండే కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు కార్యాలయం అక్కడే కొనసాగుతున్నది,దీని వలన ప్రజలు తీవ్రమైన అసౌకర్యానికి గురి అవుతున్నారు ముఖ్యంగా గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగలేదు గ్రామాల బాగోగులు చూడాల్సిన బాధ్యత కార్యదర్శుల పైన ఉన్నది ఆజమాషీ చేయాల్సిన డీఎల్ పీఓ కార్యాలయము లేకపోవడం వలన గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు కలిగితే డీఎల్ పీఓ కు విన్నవిస్తారు,ఈ కార్యాలయం జహీరాబాద్ లో లేనందున సంగారెడ్డికి వెళ్లలేక తీవ్ర సమస్యలతో సతమతమవుతున్నారు కాబట్టి జిల్లా అధికారులు దృష్టి సారించి జహీరాబాద్ డివిజన్ కు సంబంధించిన డీఎల్ పీఓ కార్యాలయాన్ని వెంటనే జహీరాబాద్ లో ప్రారంభించి ప్రజల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేయడం జరుగుతుంది

**డిఎల్ పిఓ కార్యాలయం తక్షణమే ఏర్పాటు చేయాలి..ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం**



గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగలేదు గ్రామాల బాగోగులు చూడాల్సిన బాధ్యత కార్యదర్శుల పైన ఉన్నది ఆజమాషీ చేయాల్సిన డీఎల్ పిఓ కార్యాలయానికి ఉంటుంది గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలిగితే డీఎల్ పిఓ కు విన్నవిస్తారు,ఈ కార్యాలయం జహీరాబాద్ లో లేనందున సంగారెడ్డికి వెళ్లలేక తీవ్ర సమస్యలతో సతమతమవుతున్నారు కాబట్టి జిల్లా అధికారులు దృష్టి సారించి జహీరాబాద్ డివిజన్ కు సంబంధించిన డీఎల్ పిఓ కార్యాలయాన్ని వెంటనే జహీరాబాద్ లో ప్రారంభించి ప్రజల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు

**నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో లేని జహీరాబాద్ డివిజనల్ పంచాయతీ అధికారి పైనా చర్యలు తీసుకోవాలి**

జహీరాబాద్ నియోజకవర్గం లో డివిజనల్ పంచాయతీ అధికారి తీరు మార్చుకొని ప్రజలకు అందుబాటులో ఉండాలని దళిత నేత తుంకుంట మోహన్ కోరారు. దళాల్లి కాలం నుండి జహీరాబాద్ డివిజన్ పరిధిలో అందరు డివిజనల్ అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేస్తుంటే,, డివిజనల్ పంచాయతీ అధికారి మాత్రం హైదరాబాద్ నుండి మరియు సంగారెడ్డి నుండి రావడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రజావాణి లో కూడ ఫిర్యాదు చేయడం జరిగింది అని అన్నారు.ఇప్పటికైనా డివిజనల్ పంచాయతీ అధికారి తీరు మార్చుకోకపోతే జిల్లా కలెక్టర్ కు మరియు పంచాయతీ రాజ్ కమీషనర్ లకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించడం జరిగింది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ జెండా శత ఆవిష్కరణ

**సిరిసిల్లటౌన్, నేటిధాత్రి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం "నిత్య జాతీయ పతాకావిష్కరణ వంద (శత) వ రోజు కార్యక్రమంలో" భాగంగా సిరిసిల్ల చేనేత కళాకారుడు వెల్ది హరి ప్రసాద్ పతాకావిష్కరణ చేయడం జరిగినది. అగ్గిపెట్టెలో చీర , సూది బెజ్జంలో దూరే చీర , ప్రముఖుల ముఖ చిత్రాలతో నేసిన వస్త్రాలతో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ మాట్లాడుతూ జాతీయ పతాకావిష్కరణ అవకాశం మాన్యులకే కాకుండా సామాన్యులకు కూడా అందించేటువంటి నిత్య జాతీయ పతాకావిష్కరణ అభినందనీయమని, ప్రతిరోజు విద్యార్థుల చేత జాతీయ పతాకావిష్కరణ చేయించడం ఒక వినూత్న కార్యక్రమమని ఈ విధంగా ఈ విధమైన కార్యక్రమాన్ని నిర్వహించే రాష్ట్రంలోని ఏకైక కళాశాల ప్రభుత్వ





జూనియర్ కళాశాల అని తెలిపారు .ప్రతి విద్యార్థి దేశభక్తి భావాలను పెంచుకోవాలని క్రమశిక్షణతో చదివితే ఎలాంటి ఉన్నత ఉద్యోగాలైన సాధించవచ్చు అని పేర్కొన్నారు. విద్యతోపాటు పుస్తక పఠనం చేయాలని ప్రతి విద్యార్థి సెల్ ఫోన్లకు దూరంగా ఉండి, మీ గురువులు చెప్పే విషయాలను పాటించి. ఇష్టపడి,కష్టపడి చదివితేనే మీ లక్ష్యాన్ని చేరగలుగుతారని ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని వారు తెలిపారు. పట్టుదలతో కష్టపడి ఇష్టంతో ఏ రంగంలో , ఏ కళ లోనైనా పనిచేసిన విజయాన్ని సాధిస్తారని వారు తెలిపారు. కార్యక్రమంలో వారు తయారు చేసిన చేనేత వస్త్రా న్ని విద్యార్థులకు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కనక విజయ రఘునందన్,అధ్యాపకులు శ్రీధర్, కేదారేశ్వర్ ,బి.వెంకటేశం. సామల వివేకానంద్.ఈ కనకయ్య. .అరుంధతి. విజయ ,రాజయ్య , ఆంజనేయులు, చంద్రమౌళి, సురేష్ ,సరోజ, చంద్రశేఖర్,రాజశేఖర్,శ్రీనివాస్, సుజిత , మమత,నర్మద, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యుత్ అంతరాయంపై ప్రజావాణిలో ఫిర్యాదు



**జైపూర్, నేటిధాత్రి:**

మంచిర్యాల జిల్లా భీమరం మండలం మద్దికల్ లో విద్యుత్ అంతరాయంపై స్థానిక మండల బిజెపి నాయకులు ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు. తరచు విద్యుత్ లైన్లలో సమస్యలు ఏర్పడి విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలోని వివిధ పనులకు విద్యుత్ అంతరాయంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.విద్యుత్ సమస్య ఎదురైనప్పుడు సంబంధిత సిబ్బంది స్పందించడం లేదని గ్రామ ప్రజలు ఆరోపించారని తెలిపారు.సబ్ స్టేషన్ కి ఎన్ని సార్లు ఫోన్ చేసి సమస్యను తెలిపిన ఫలితం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాడెం శ్రీనివాస్,బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బోర్లకుంట శేఖర్,ఉపాధ్యక్షులు సెగ్గం మల్లేష్ పాల్గొన్నారు.

## 17నవంబర్ న మహారుద్రయాగ మహోత్సవం

**కుంకుమేశ్వర ఆలయంలో ఘనంగాబిల్వార్చన కార్యక్రమం**

**పరకాల, నేటిధాత్రి:**



పట్టణంలోని కుంకుమేశ్వర ఆలయంలో కార్తీకమాస మహా రుద్రయాగా మహోత్సవం 17నవంబర్ సోమవారం రోజున ప్రముఖ పండితులు కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు మహారుద్రయాగ సమితి సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా రుద్రయాగ సమితి మరియు ఆలయ ధర్మకర్తల మండలి,దాతల సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ యాగంలో ప్రాసాద ప్రదక్షిణ,ఉత్సవ అనుజ్ఞ, ప్రత్యాహ్నికపూజా,గోపూజా, గణేశపూజన,పుణ్యాహవాచ,పంచగవ్యప్రాశన,అగ్ని ప్రతిష్ఠాపన,మహారుద్రయాగము,మహాపూర్ణాహుతి,మహదాశీర్వచనము,తీర్థ ప్రసాద వితరణ,మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించబడునని పేర్కొన్నారు.

**ఆలయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమం**



కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమం దాతలు గందే సదానందం జగత్ లక్ష్మీ మరియు ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ కోమల్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తూ స్వామీవారిని స్మరిస్తూ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కొలువురి రాజేశ్వరరావు,మహా రుద్రయాగ సమితి అధ్యక్షులు ఎర్ర లక్ష్మణ్,మహా రుద్రయాగ సమితి కన్వీనర్ గంధ రవి,కో కన్వీనర్ ఆముదాల పెళ్లి అశోక్,పోచురాజు వెంకట్ రెడ్డి మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలు పరిష్కరించాలి**

**కటకం జనార్ధన్ పట్టణ అధ్యక్షుడు**



**భూపాలపల్లి, నేటిధాత్రి:**

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఉన్నటువంటి సమస్యలపై జిల్లా కలెక్టర్ హాస్పిటల్ సూపరిటెండెంట్ ని సమస్యలను పరిష్కరించాలని వారు సూపర్డెంట్ ను కోరారు కానీ వారం రోజులు గడుస్తున్నా హాస్పిటల్ యొక్క సమస్యలు పెరుగుతున్నాయి తప్ప వాటి పరిష్కారం కావడం లేదు కావున జిల్లా కలెకర్ట్ సమక్షంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ సెల్ లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వ్రాసిన వినతిపత్రం ను భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్దన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి కలెక్టర్ కి అందించడం జరిగింది.

## సీసీఐ కేంద్రాల్లోనే రైతులు పండించిన పత్తికి మద్దతుధర.

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**



**చిట్యాల, నేటిధాత్రి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని బాలమురుగన్ పత్తి మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులెవరూ ప్రైవేటు వ్యక్తులకు పత్తిని అమ్ముకుని నష్టపోవద్దని, సీసీఐ కేంద్రాల్లోనే రైతులు పండించిన పత్తికి కనీస మద్దతు ధర లభిస్తుందని అన్నారు.శ్రీ బాలమురుగన్ ఇండస్ట్రీస్ కాటన్ మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రంలో ప్రైవేట్ వ్యాపారులను ప్రోత్సాహించవద్దని, బయ్యర్ మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు పండించిన పత్తిని సీసీఐ కేంద్రాలకు తెచ్చే ముందు తేమ లేకుండా ఉండేలా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. సీసీఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించాలంటే తప్పనిసరిగా కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు. సీసీఐ కేంద్రాల్లో రైతులకు సరిపడ వసతులు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిసిఐ అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మధు వంశీ, టౌన్ అధ్యక్షులు బుర లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, చిలకల రాయకొమురు, చిలుమల రాజమౌళి, బుర్ర శ్రీనివాస్, మార్కండేయ, నరసయ్య కిషన్, సదయ, పుల్ల సమ్మయ్య,,

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం చేసిన నాయకులు



**జహీరాబాద్ ,నేటిధాత్రి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాతకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా,సోమవారం ఝరాసంగం మండలం పరిధిలో కక్కర్ వాడ గ్రామ లో తాటిపల్లి నాగమణి మహిపాల్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సకాలంలో ఇల్లు పూర్తి చేసుకొని ఇలాంటి మంచి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రభుత్వం తరపున కోరుకుంటున్నాము అన్నారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో మన ప్రజా ప్రభుత్వం మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహింస్తోంది.



ప్రజలు అందరూ సద్వినియగం చేసుకోవాలని కోరుకుంటున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హన్మంత్ రావు పాటిల్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్ నాయకులు మారుతి రావు సంగ్రామ్ పాటిల్ డప్పురు సంగన్న రాజ్ కుమార్ స్వామి గ్రామ యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి గోపాల్ రెడ్డి మాజీ ఎం పి టిసి నర్సిములు.అడ్వకేట్ షకీల్ సర్ శ్రీనివాసరెడ్డి రాంరెడ్డి పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సింలు.యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతలగట్టు శివరాజ్ మండల సోషల్ మీడియా ఇంచార్జి నవీన్ సుభాష్,మాణయ్య ఇస్మాయిల్ తధీతరులు పాల్గోని మహిపాల్రెడ్డికి శుభకాంక్షలు తెలియజేసారు .

## తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన జె ఏ సి నాయకులు.



**చిట్యాల, నేటిధాత్రి:**

42 శాతం రిజర్వేషన్ సాధన సమితి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలాలలో రిప్రజెంటేషన్ ఇవ్వడం జరుగుతుంది అందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో బిసి ఎస్సి ఎస్టీ జె ఏ సి ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కి 42% విద్య ఉద్యోగ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లు 9వ షెడ్యూల్లో చేర్పు మరియు కామారెడ్డి డిక్లరేషన్ అమలు గురించి రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు 42%రిజర్వేషన్ సాధన సమితి మండల కోఆర్డినేటర్ చింతల రమేష్ మాట్లాడుతూ 42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి తరపున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపడుతున్నామని. రాష్ట్రంలోని పిల్ నెంబర్ 3 మరియు 4 ద్వారా మార్చి 2025లో విద్యా ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతూ ఆమోదించింది ఈ బిల్లు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలుగా కేంద్రం వద్ద తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి తొమ్మిదవ షెడ్యూల్లో అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలని,రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం 42% రిజర్వేషన్ లో ఉపవారికరణ సబ్ క్యాటగిరేషన్ చేయాలి అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలి కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించిన మొదటి సంవత్సరంలో కేటాయించిన 9200 కోట్లలో కేవలం 2068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు ఈ సంవత్సరం కూడా ఖర్చులు అలాగే ఉన్నాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్య ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం మొత్తం 40 వేల కోట్లు తక్షణమే అనగా ఈ ఆర్థిక సంవత్సరంలోగా ఖర్చు చేయాలి మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని. రాష్ట్రంలో అన్ని నామినేటెడ్ పోస్టులు కమిషన్లు బోర్డులు మరియు సలహా మండల్లో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ ఎస్సీ ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఇది సామాజిక న్యాయం సమాన అవకాశాలు తగు ప్రాతినిధ్యం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమని మేము గట్టిగా నమ్ముతున్నాం. ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మండల కోఆర్డినేటర్ శీలపాక నాగరాజ్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జెన్నే యుగేందర్,బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మండల నాయకులు పర్లపల్లి కుమార్, పుల్ల అశోక్, నేరెళ్ల రమేష్, కార్యదర్శి మట్టేవాడ కుమార్, గడ్డం కొమురయ్య, పోన్నం అశోక్ గౌడ్, రషీద్, గుర్రం శ్రీనివాస్, సంపంగి సతీష్, మాచర్ల దయాకర్ గౌడ్ మోత వెంకటేష్ పెరుమడ్ల నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## హరీష్ రావు కుటుంబన్ని పరామర్శించిన మాజీ మంత్రి రెడ్యానాయక్



**డోర్నకల్ ఆర్సి, నేటిధాత్రి:**

హైద్రాబాదు లో మాజీ మంత్రి,సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులు కాగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూన్న డోర్నకల్ మాజీ ఏమ్మెల్యే, మాజీ మంత్రి,డిఎస్ రెడ్యానాయక్, ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, అచ్యుతరావు, రవీందర్, రాంబాబు, గడ్డం వెంకన్న,సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రావు, రాంపల్లి రవి గౌడ్,కూరవి పిచ్చిరెడ్డి, కత్తెరశాల విద్యాసాగర్, ఆయుబ్ పాషా,గందసిరి క్రీష్ణ గౌడ్,ముఖేష్,కొమ్ము నరేష్,ధర్మారాపు వేణు,పేపర్ శ్రీను, డోర్నకల్ నియోజకవర్గ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపులను తొలగించాలి.



**చిట్యాల, నేటిధాత్రి:**

చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న వైన్ షాపు మరియు బెల్ట్ షాపులను తొలగించాలని వీసీకే పార్టీ సిపిఐ ఎమ్మెల్ మరియు డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులతో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సంఘాల నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రార్థన మందిరాలకు లేదా పాఠశాలలకు 500 మీటర్ల దూరంలో వైన్ షాపులు నడిపించాలని ఆదేశాలు ఇచ్చిన కానీ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైంజ్ డిపార్మెంట్ మాత్రం 100 మీటర్ల పరిధిలో వైన్స్ షాపులు నడిపించవచ్చని ఆదేశాలు ఇచ్చారు. కనీసం వంద మీటర్ల దూరం లేకుండా చిట్యాల మండలంలోని వైన్స్ లు మరియు బెల్ట్ షాపులు ఇష్టఅనుసారంగా విచ్చలవిడిగా నడిపిస్తున్న ఇక్కడి అధికారులు నిమ్మకు నీరెత్తునట్టు భాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. ఈ వైన్స్ షాప్స్ మరియు బెల్ట్ షాప్స్ విద్యార్థులు వచ్చే దారిలో ఉండడం వలన విద్యార్థులు మరియు యూవతి యూవకులు టీచర్స్ ఇబ్బందులకు గురి అవుతున్నారు విద్యార్థులు యువత మద్యనికి ప్రభావితం అవుతున్నారు ఈ ప్రభావితం భవిష్యత్ తరానికి ప్రమాదకరం కావున ఇలాంటి వైన్స్ మరియు బెల్ట్ షాపుల తొలగిచలని అన్నారు,ఈ కార్యక్రమంలో వికేసి పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ మరియు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భూక్యా నవీన్. విద్యార్థులు కనకం హితేష్. ఉదయ్. వినయ్. తదిర్లు పాల్గొన్నారు

## హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప-ఎన్నికల ప్రచారంలో డాక్టర్.మడికొండ శ్రీను

**పరకాల, నేటిధాత్రి:**



హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప-ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఎంఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకోరుతూ టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ పక్షాన ఎన్నికల ప్రచారం ఎర్రగడ్డ, అమీర్ పేట,సోమాజిగూడ, యూసుఫ్ గూడ డివిజన్ ఏరియాలలో ఏఐసీసీ ఎస్సీ సెల్ కో-ఆర్డినేటర్,టీపీసీసీ ఎస్సి సెల్ చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం నాయకత్వంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల పోస్టర్స్, కరపత్రం చూపుతూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్లు డబ్బేట రమేష్,నత్తి కౌర్నెల్,అర్షంఅశోక్,జమ్మికుంటవిజయ్,రాజశేఖర్,శివశంకర్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారం కొరకు ఈనెల 15న లోక్ అదాలత్

**▸▸సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి రజిని**

**వనపర్తి, నేటిధాత్రి:**



వనపర్తి జిల్లాలో కోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారం కొరకు ఈనెల 15న ప్రత్యేక లోక్ అదాలత్ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి రజిని ఒక ప్రకటనలో తెలిపారు . జిల్లాలోని కేసులు పెండింగ్ లో ఉన్న కక్షిదారులు వినియోగించుకోవాలని క్రిమినల్ చెక్ బోన్స్ మెయింటెనెన్స్ గృహ హింస ప్రైవేట్ బీమా వివాదాలు ఆస్తి విభజన కుటుంబ వివాదాలు వనపర్తి జిల్లాలో పెండింగ్లో ఉన్న కేసులు ఉన్న కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కోరారు ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి డి.ఎస్.పి వెంకటేశ్వరరావు కోర్టు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పలిమల మహా ముత్తారంలో సివిల్ సర్వీస్ అధికారుల పర్యటన

**భూపాలపల్లి ,నేటిధాత్రి:**




జిల్లా పరిధిలోని పలిమెల, మహా ముత్తారాం మండలాల్లో ఈ నెల 8 నుండి 15వ తేది వరకు సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం పర్యతించనున్నందున అధికారులు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్సోరి నుండి మొత్తం 12 మంది సివిల్ సర్వీసెస్ అధికారులు పర్యటన నిమిత్తం జిల్లాకు రానున్నారని, పలిమెల, మహా ముత్తారం మండలాల్లో వసతి, భోజన సౌకర్యాలు ముందస్తుగా సిద్ధం చేయాలని సూచించారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిశీలన ఉంటుందని సంబంధిత శాఖలు విభాగాలవారీగా నోట్స్ సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాల ఫీల్డ్ విజిట్ అనంతరం అధికారులు పర్యటనపై ఫీడ్ బ్యాక్, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ కోసం నివేదికలను తయారుచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కంది కొండ జాతర పనులు పరిశీలన

**డోర్నకల్ఆర్సి ,నేటిధాత్రి:**





మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ కేంద్రం ఐన కురవి మండలంలోని కందికొండ గ్రామ శివారులో ఉన్న కందగిరి గుట్టపై కొలువు ఐన శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి మహా జాతర సందర్భంగా ఈనెల 5వతేదీన కార్తీకపౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని నిర్వహించనున్న మహ జాతర నేపథ్యంలో జాతరకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టిన పనులు పురోగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన మాజీ జెడ్పీటిసి, కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్, ఈ కార్యక్రమంలో మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్, సిరొలు ఎస్సై సంతోష్, విద్యుత్ శాఖ అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ సంతోష్ కుమార్‌ను అభినందించిన అధికారులు




**పరకాల, నేటిధాత్రి:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ బి. సంతోష్ కుమార్ ను తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాణ మరియు కళాశాల విద్య కమిషనర్ ఎ.దేవసేన అభినందించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొర్రూరులో ప్రిన్సిపల్ గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో గేల్ కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ వారి సహకారంతో నాలుగు కోట్లు మంజూరు చేయించి నూతన కళాశాల భవనాన్ని నిర్మించినందుకు అలాగే ప్రస్తుతం పరకాలలో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి కృషి చేసినందుకు మరియు డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచడంతోపాటు వారి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్నందుకుగాను అక్టోబర్ 29,30 తేదీల్లో రెండు రోజులపాటు హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్ సమావేశంలో ఆయనను అధికారులు ప్రశంసించి, అభినందించారు.

## అకాల వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

**▸▸తహసిల్దార్ శ్రీనివాస్.**



**నిజాంపేట, నేటిధాత్రి:**

అకాల వర్షాలు ఏ సమయంలో సమీపిస్తున్నయో! అర్థం కావడం లేదని రైతులు అకాల వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. నిజాంపేట మండలంలో మాట్లాడుతూ.. రైతులు ఆరుకాలం కష్టించి పండించిన పంట కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోశారాని కాబట్టి అకాల వర్షాలకు ధాన్యాన్ని కాపాడుకోవాలన్నారు. రైతులు టార్పోలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అలాగే నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని సూచించారు.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కుటుంబానికి పరామర్శించిన యువ నాయకులు షేక్ సోహెల్

**జహీరాబాద్, నేటిధాత్రి:**



మాజీ మంత్రి సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు కుటుంబానికి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి నివాళులర్పించిన ఝరాసంగం మండలం తుమ్మన్ పల్లి గ్రామ యువ నాయకులు షేక్ సోహెల్ గారు. గౌరవనీయులు మాజీ మంత్రివర్యులు ప్రస్తుత సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు గారి తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు రావు చిత్ర పటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి వెళ్లి తన సానుభూతిని వ్యక్తం చేస్తూ దేవుడు వారి కుటుంబానికి ధైర్యం నింపాలని కోరినారు, షైక్ సోహైల్ మరియు శశివర్ధన్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు,

## దారూర్ జాతర: కలెక్టర్ ఆదేశాలు, భక్తులకు సౌకర్యాలు

**జహీరాబాద్, నేటిధాత్రి:**



నవంబర్ 11 నుంచి 16 వరకు జరగనున్న దారూర్ జాతరను భారీ ఎత్తున నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు జాగ్రత్తగా ప్రయాణించి జాతరను విజయవంతం చేయాలని ఫాస్టర్ వైఎం భాస్కర్ తెలిపారు.

## మిషన్ భగీరథ..



**▸▸క్వాలిటీ కంట్రోల్ పై పర్యవేక్షణ.**

**నిజాంపేట, నేటిధాత్రి:**

గ్రామాల్లో ప్రజలకు అందుతున్న మిషన్ భగీరథ నీటిపై క్వాలిటీ కంట్రోల్ ఏఈ సుధాకర్, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి పర్యవేక్షించారు. మండలంలోని నగరం తండా గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గల మిషన్ భగీరథ నీటికి సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారు. వాటర్ ట్యాంకులు, ఇండ్లలోకి సరఫరా అయ్యే నీటిని పరిశీలించి వాటి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్, మిషన్ భగీరథ హెల్పర్ పరశురాములు, బలిజ భాస్కర్, తదితరులు ఉన్నారు.

## కొల్లూరులో ఉచిత కంటి పరీక్షల శిబిరం:

**జహీరాబాద్, నేటిధాత్రి:**



సుమిత్ర ఐ కేర్ హాస్పిటల్ జహీరాబాద్ వారి అధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం కొల్లూరు గ్రామ పంచాయితీ ఆవరణలో ఏర్పటు చెయ్యడం జరిగింది...ఇట్టి కార్యక్రమములో మాజీ ఎంపీటీసీ సీహెచ్ రాజ్ కుమార్, కొల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డప్పూరు సంగమేష్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతలగట్టు శివరాజ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మండల బీసీ జేఏసీ ఉపాధ్యక్షులు దిగంబర్,మలగరి బాలప్ప, మొగుడంపల్లి విష్ణు,డప్పూర్ రాములు,కుమ్మరి దశరథ్, మరియు హాస్పిటల్ సిబ్బంది,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,వృద్ధులు పాల్గొన్నారు...ఇట్టి కార్యక్రమములో కంటి సమస్యలు ఉన్నవారికి కంటి పరీక్షలు చేసారు..

## అభివృద్ధిపై ప్రశ్నిస్తే దాడులకు దిగుతారా




**▸▸బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్**

**గుండాల, నేటిధాత్రి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అద్వాన పరిస్థితులపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు గూండాలుగా వ్యవహరించి భౌతికరిదారులకు దిగటం ఎంతవరకు సరైనదని గుండాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెల్లం భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు డిజిటల్ మీడియా ద్వారా రహదారుల పరిస్థితి పై ప్రశ్నిస్తే భౌతిక దాడులకు దిగుతూ మణుగూరు పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడి చేసి కాలబెట్టడం ఎంతవరకు సరైంది అని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేక అడిగే వారి పైన వారి పార్టీ కార్యాలయాల పైన దాడులకు దిగితే పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడతారు అనుకోవడం వారి అవివేకమని అన్నారు. అభివృద్ధి చేతకాక అడిగే వారిపై దాడులు చేయడమే మీ సంస్కృతి ఇదే మీ ప్రజా పాలన అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయకలేక ప్రజలను మభ్య పెట్టేందుకు కొత్త రకం నాటకం తెరలేపిందని అన్నారు . ఈ దారిలో పాల్గొన్న కాంగ్రెస్ గుండాలపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పై దృష్టి సారించి ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని లేని పక్షంలో మరింతగా కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా ముందుకు కదులుతాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతిక దాడులకు దిగటం మానుకోవాలని లేని పక్షంలో చట్టపరంగా వెళ్లి వారికి శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి టి రాము, యువజన విభాగమ అధ్యక్షుడు సయ్యద్ అజ్జు,బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాములు,పార్టీ నాయకులు గడ్డం వీరన్న, కటికం నాగేశ్వరరావు, జాడి ప్రభాకర్, గోగ్గల రాంబాబు,పొంబోయిన సుధాకర్, బొమ్మెర్ల శ్రీను, బొమ్మెర్ల పద్మారావు, బొమ్మెర సతీష్, గంగాధరి ప్రమోద్, జనగం లాలయ్య, భూక్య శ్రీను, ఆగయ్య, గంగాధరి నాగన్న, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నివాళులు అర్పించిన వీరేష్ రావు



**పరకాల, నేటిధాత్రి:**

సోమవారం నాడు హైద్రాబాదు లో మాజీ మంత్రి,సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు,తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులు కాగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పరకాల బిఆర్ఎస్ యువనాయకులు వీరేష్ రావు సత్యనారాయణ రావు చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## వనపర్తి జిల్లా లో 30 పోలీస్ యాక్ట్ అమలు

**▸▸అనుమతి సభలు సమావేశాలు నిర్వహించరాదు**

**▸▸జిల్లా ఎస్పీ రావుల గిరీదర్**

**వనపర్తి, నేటిదాత్రి:**



వనపర్తి పట్టణం. జిల్లాలో ప్రజల జీవనానికి ఇబ్బంది కలిగించే సభలు సమావేశాలు ర్యాలీలు అనుమతి లేకుండా నిర్వహించా రాదని ఎస్పీ రావుల గిరీదర్ ఒక ప్రకటనలో తెలిపారు డి.ఎస్.పి ఉన్నత పోలీస్ అధికారులచే అనుమతి పొందాల్సి ఉంటుందని ఎస్పీ తెలిపారు ఈనెల 30 వరకు వనపర్తి జిల్లా లో పోలీస్ యాక్ట్ 30 అమల్లో ఉంటుందని ఎస్పీ తెలిపారు అనుమతి సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు

# ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

▶▶ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

▶▶ప్రజావాణికి 149 దరఖాస్తులు



**సిరిసిల్లటౌన్, నేటిధాత్రి:**

సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం



149 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఆయా శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని పరిష్కారమయ్యాయి? తదితర వివరాలపై ఆరా తీశారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు




ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు. రెవెన్యూ కు 58, డీఆర్డీఓ కు 20, హౌసింగ్ కు 14, ఎస్డీసీకి 11, డీపీఓ కు 7, డీఈఓ 6, డీఎంహెచ్ఓ, సెస్ కు ఐదు చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, ఉపాధి కల్పన అధికారికి మూడు చొప్పున, డీసీఎస్ఓ, ఎక్సైజ్ ఆఫీసు కు రెండు చొప్పున, డీసీఓ, ఫారెస్ట్ అధికారి, రిజిస్ట్రార్, డీఎస్సీడీఓ, డీవీహెచ్ఓ, డీ ఎం ఆర్టీసీ సిరిసిల్ల, జిల్లా సంక్షేమ అధికారి, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, ఎల్ డీ ఎం కు ఒకటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

▶▶సీసీఐ పత్తి కొనుగోళ్లను ప్రారంభించిన, గండ్ర సత్యనారాయణ రావు

▶▶ప్రైవేటు వ్యక్తులు, దళారులకు అమ్ముకొని మోసపోవద్దు

▶▶రైతులు పత్తి పంటను సీసీఐ కేంద్రాల్లో అమ్ముకోవాలి




**శాయంపేట, నేటిధాత్రి:**

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను సీసీఐ కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని గండ్ర సత్యనారా యణరావు సూచించారు. పరకాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన పత్తి కొనుగో లు కేంద్రాన్ని ఎమ్మెల్యే లిద్దరు రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వేరు వేరుగా మాట్లాడుతూ సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతు లు సద్వినియోగం చేసుకొని, మద్దతు ధరను పొందాలని అన్నారు. 8 నుండి 12 శాతం వరకు తేమ శాతం ఉండడం వలన రైతులు నష్టపోతున్నా



రని 20 శాతం తేమ ఉండే విధంగా కొనుగోలు చేయాల న్నారు. ప్రతి ఎకరాకి 7 క్వింటాళ్లు కొనుగోలు చేయాలనే నిబంధన కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి, 12 క్వింటాలు కొను గోలు చేసేలా రైతులకు సహక రించాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపో యిన ప్రతి ఒక్కరికి పరిహారం అందించేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుం దని, అధికారులు వెంటనే సర్వే చేసి ప్రభుత్వానికి నివే దిక అందించేలా సహకరిం చాలన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యేలు తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు స్లాట్ బుకింగ్ చేసుకుని పత్తిని తీసుకురావాలని సూచించా రు. అంతకుముందు వివిధ పంటలకు సంబంధించిన కనీస మద్దతు ధర పోస్టర్ ను ఎమ్మెల్యేలు, అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మండల బిజెపి ఆధ్వర్యంలో మోటర్ బోరు ప్రారంభం...



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**

తంగళ్ళపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో. గ్రామస్తులు ఇతర అవసరాల కోసం నీరు అవసరం ఉండడంతో గ్రామంలోని నీటికి ఇబ్బందులు. ఎదుర్కొనడంతో. గ్రామస్తులు ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల బిజెపి అధ్యక్షులు. వేన్నమనేని. శ్రీధర్ రావు ఆధ్వర్యంలో. నీటి అవసరాల గురించి. కరీంనగర్ ఎంపీ. కేంద్ర మంత్రి. బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా. తాను స్పందించి. ప్రజల కు. నీటి అవసరాన్ని గుర్తించి ఎంపీ. నిధుల నుండి బోరు. మోటారు మంజూరు చేయడం జరిగిందని. తద్వారా బోరు బండి పంపించడంతో. మండల బిజెపి అధ్యక్షులు వేన్నమనేని శ్రీధర్ రావు. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి. కొబ్బరికాయ కొట్టి. బోరు పాయింట్ వేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. అడిగిన వెంటనే. ప్రజల అవసరాల నిమిత్తం బోరు మోటర్ మంజూరు చేయడంతో. కరీంనగర్ ఎంపీ. కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ప్రజల అందరి తరపున. ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో. రాజన్న సిరిసిల్ల జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి .రాజు. బీజేవైఎం. జిల్లా సెక్రెటరీ చిందం .నరేష్. తంగళ్ళపల్లి మండల జనరల్ సెక్రెటరీ రాజు. సందీప్ గ్రామ సీనియర్ నాయకులు ముత్యం మరియు గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



**పఠాన్‌చేరు, నేటిధాత్రి:**

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని అమీన్పూర్ గ్రామంలో పురాతన దేవాలయం ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు ఏర్పాటుచేసిన ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో అమీన్పూర్ గౌడ సంఘం, ఈదమ్మ తల్లి ఆలయ కమిటీ



ఆధ్వర్యంలో ఘనంగా విగ్ర ప్రతిష్ట కార్యక్రమం జరిపారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమీన్పూర్ మున్సిపాలిటీ చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున గౌడ సంఘ నాయకులు గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారని తెలిపారు అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

# శ్రీ చైతన్య స్కూల్ పై ఆర్,టి,ఓ కు ఫిర్యాదు



▶▶చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**భూపాలపల్లి ,నేటిధాత్రి:**

భూపాలపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆర్ టి ఓ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సొతుకు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా శ్రీ చైతన్య స్కూల్ వ్యాన్ లో సెట్టింగ్ కెపాసిటీకి మించి విద్యార్థులను ఎక్కించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆ పాఠశాల స్కూల్ వ్యాన్లకు సంబంధించి కేవలం ఒకే క్లీనర్ తో నడిపిస్తున్నారని, మిగతా స్కూల్ వ్యాన్లకు క్లీనర్లు లేరని తెలిపారు. స్కూల్ వ్యాన్ లో తప్పనిసరిగా ఉండవలసిన ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ కిట్ పూర్తిగా లేవు అన్నారు. విద్యార్థుల వద్ద వ్యాన్ ఫీజుల పేరు మీద వేలాది రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నప్పటికీ సిట్టింగ్ కెపాసిటీ మించి విద్యార్థులను వ్యాన్ లో ఎక్కువమందిని తరలిస్తూ విద్యార్థులను నిలబెడుతున్నారని తెలిపారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమడుతున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం నడిపిస్తున్న స్కూల్ వ్యాన్లను తనిఖీలు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, దేవేందర్, వంశీ, పవన్, కర్ణాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా సగర సంఘం ప్రతిభా పురస్కారాలు అందజేత



**వీణవంక, నేటిధాత్రి:**

తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల అవార్డు బహుమతుల ప్రధాన ఉత్సవం నిర్వహించారు. కాగా వీణవంక మండలంలోని శ్రీరాములపేట గ్రామానికి చెందిన పొట్ల శ్రీ వెస్టన్ డాన్సు విభాగంలో ప్రతిభ కనబర్చింది. కాగా ఆ చిన్నారి ప్రత్యేక బహుమతికి ఎంపిక కాగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆమెకు మెడల్‌తో పాటు సర్టిఫికెట్, షీల్డు, నగదు బహుమతి అందజేశారు. అలాగే జిల్లాకు చెందిన పలువురికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం గౌరవ అధ్యక్షుడు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పరి శేఖర సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెదబుద్దుల సతీష్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాసు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టరాజు సగర, నాయకులు మార్క సురేష్, ఉప్పరి మహేందర్ సగర, శ్రీ సాయి గణేష్ సగర, కానిగంటి శ్రీనివాస్ సగరతో పాటు కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడ గుట్ట పైకోటి 35 లక్షల రూపాయల వ్యయంతో


▶▶భూమి పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

▶▶అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం



**పఠాన్‌చేరు, నేటిధాత్రి:**

ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో నూతన దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో ఉపకరిస్తాయని పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు సోమవారం నాడుఅమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం గుట్ట పైన ఒక కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించబోతున్నట్లు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అయ్యప్ప భక్తుల సమక్షంలో వేద పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య ఎమ్మెల్యే జిఎంఆర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని



హామీ ఇచ్చారు. నియోజకవర్గం లో సొంత నిధులతో 200 కు పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి భక్తులందరూ విరివిగా విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ నరసింహ గౌడ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, సీఐ నరేష్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సిమ్మింగ్ పూల్ లో మునిగి ఇద్దరు విద్యార్థులు మృతి

**పఠాన్‌చేరు, నేటిధాత్రి:**

స్విమ్మింగ్ పూల్ లో ఈత కొట్టడానికి వెళ్లి ఇద్దరూ పిల్లలు మృతి చెందిన సంఘటన అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది అమీన్పూర్ సీఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం 2-11-2025న సాయంత్రం 05:00 గంటల సమయంలో అమీన్పూర్ పరిధిలోని అర్బన్ రైస్ స్ప్రింగ్ ఈస్ ఇన్ ద ఏయిర్, లో నివాసం ఉండే శరగడం షణ్ముఖ కుమార్ కుమార్తె ప్రజ్ఞ (9), విజయ్ రెడ్డి కుమార్తె ఆద్విక రెడ్డి(8) లు అదే కమ్యూనిటీలో ఉండే స్విమ్మింగ్ పూల్ లోకి ఈతకొట్టడానికి వెళ్ళి, నీట మునిగి కొన ఊపిరి తో ఉండగా వారిలో ఒకరిని లోటస్ హాస్పిటల్,మియాపూర్ కి చికిత్స కోసం తరలించగా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ప్రజ్ఞ రాత్రి 11:03 గంటలకి చనిపోయింది. అద్వికరెడ్డిని హెూలిస్టిక్ హాస్పిటల్, కొండాపూర్ కి తరలించగా చికిత్స పొందుతూ తేదీ: 03/11/2025 నాడు తెల్లవారు జామున 02:00 గంటలకి చనిపోయింది. అర్బన్ రైజ్ ఫెసిలిటీ మేనేజ్మెంట్ వారు ఎటువంటి ముందస్తు జాగ్రతలు తీసుకోపోవడం అజాగ్రత్త నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఇద్దరు పిల్లలు నీట మునిగి చనిపోయినట్టు తల్లిదండ్రులు ఇవ్వడంతో సిఐ నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు



# బీసీ సంక్షేమ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతిపత్రం..



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్థానిక మార్కండేయ గుడిలో జరిగిన బీసీ సంక్షేమ సభ్యుల అందరి సమక్షంలో జరిగిన సమావేశంలో సభ్యులందరూ కలిసి బీసీ సంక్షేమంపై 42%. రిజర్వేషన్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బీసీల విషయంలో. 42% విద్యా ఉద్యోగుల స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లును. 9వ షెడ్యూల్లో చేర్చుతూ. మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు గురించి. విజ్ఞప్తి చేస్తూ. 42 శాతం గురించి రిజర్వేషన్ సాధన సమితి తరపున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని. తెలియజేస్తూ. రాష్ట్ర ప్రభుత్వం. బిల్ నెంబర్. మూడు. లేదా నాలుగు. ద్వారా మార్చ్. 2025లోగా. విద్య ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో. బీసీల రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతూ. ఆమోదించిందని. బిల్లులు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత. కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలు గడుస్తున్నా. కేంద్రం వద్ద చర్చించడానికి పెండింగ్ లో ఉన్నాయని. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి తొమ్మిదవ. షెడ్యూల్డ్ అమలు చేయించే బాధ్యత. తమపై వేసుకుని అమలు అయ్యే దిశగా. చర్యలు చేపట్టాలని. ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని. రాబోయే శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లుని ప్రవేశపెట్టిచర్చించడానికి. చర్యలు తీసుకోవాలని. అలాగే. మూడు 42 శాతం. రిజర్వేషన్ ఉప. వర్గీకరణ చేయాలి. అత్యంత వెనుకబడిన. వర్గాలకు సామాజిక న్యాయం చేయాలి. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ లో బీసీ సబ్ ప్లాన్ ప్లాన్. ఏర్పాటు చేసే ప్రతి సంవత్సరం 20 0కోట్ల. ఖర్చు చేస్తామని ప్రకటించిన మొదటి సంవత్సరంలోనే కేటాయించిన. 9200 కోట్లు. కేవలం. 2068. కోట్లు మాత్రమే ఖర్చు చేశారని. ఈ సంవత్సరం కూడా ఖర్చు అలాగే ఉన్నది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్య ఉపాధి ఆర్థికంగాఅభివృద్ధి కోసం మొత్తం.40.000. తక్షణమే అనగా. ఆర్థిక సంవత్సరంలోపు ఖర్చు చేయాలని మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో నామినేటెడ్.పోస్టులు మరియు. కమిషన్ బోర్డులు సలహాలు. మండలంలో 42 శాతం ప్రాతినిధ్యం. బీసీ ఎస్సీ ఎస్టీలకు. ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ. ఇది సామాజిక న్యాయం సమాన అవకాశాలకు. తగు ప్రాతినిధ్యం. రాజ్యాంగ స్ఫూర్తికి. అను గుణమని మేము గట్టిగా నమ్ముతున్నామని. మా విజ్ఞప్తి సానుకూలంగా . పరిగణించి. తగిన చర్యలు తీసుకోవాలని. తెలియజేస్తూ. స్థానిక తంగళ్ళపల్లి ఎమ్మార్వో జయంత్.కుమార్ కి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో. బీసీ సంక్షేమ సంఘ మండల అధ్యక్షులు కందుకూరి రామా గౌడ్. కోడి అంతయ్య మాజీ జెడ్పిటిసి. కోడంరమేష్. పద్మశాలి సంఘ ఉపాధ్యక్షులు. మేర.కుల సంఘం అధ్యక్షులు వేణు. విశ్వబ్రాహ్మణ. ముంద్రాయి. దేవేంద్ర చారి. మచ్చేందర్. కర్ణాకర్ చంద్రశేఖర్. దుర్గయ్య. భాస్కర్. బాబు. వినతి పత్రం. ఇచ్చిన వారిలో ఉన్నారు



# నేటిధాత్రి®

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 4-11-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 184 రూ॥ 6.00





## నేటిధాత్రి 9 NETI DHATHRI 9

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం





పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034




# కొనసాగుతున్న కాంతార చాప్టర్ 1 హవా..


## కర్ణాటకలో 'కేజీఎఫ్ 2' రికార్డులు బద్దలు!

కన్నడ సినీ పరిశ్రమలో మరో సరికొత్త రికార్డు నమోదైంది. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన మైథలాజికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాంతార: చాప్టర్ 1' దసరా కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ చిత్రం అంచనాలను మించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. థియేటర్లలో రికార్డు కలెక్షన్లు సాధించిన ఈ సినిమా తాజాగా ఓటీటీలో కూడా స్ట్రీమింగ్ అవుతూ మరోసారి చర్చనీయాంశంగా మారింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'కాంతార: చాప్టర్ 1' ప్రపంచవ్యాప్తంగా రూ. 850 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ ఏడాది అత్యధిక కలెక్షన్స్ సాధించిన భారతీయ సినిమాగా నిలిచింది. హిందీ వెర్షన్‌లో రూ. 212 కోట్లు, తెలుగు వెర్షన్‌లో రూ. 100 కోట్లకు పైగా, కర్ణాటకలో మాత్రం ఏకంగా రూ. 250 కోట్లను రాబట్టినట్లు సమాచారం.

# రష్మిక మందన్నా ది గర్ల్‌ఫ్రెండ్ నాన్ థియాట్రికల్ రైట్స్ ఎంతో తెలిస్తే షాకే..!



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా టైటిల్ రోల్‌లో నటిస్తోన్న సినిమా ది గర్ల్‌ఫ్రెండ్. రాహుల్ రవీంద్రన్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో కన్నడ యాక్టర్ దీక్షిత్ శెట్టి హీరోగా నటిస్తున్నాడు. నవంబర్ 7న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో రష్మిక అండ్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. సినిమా విడుదల దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.
ఈ చిత్రం రిలీజ్‌కు ముందే నాన్ థియాట్రికల్ రైట్స్ విషయంలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ది గర్ల్‌ఫ్రెండ్ నాన్ థియాట్రికల్ రైట్స్‌కు ఏకంగా రూ. 21 కోట్లు పలికాయి. వీటిలో పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ రూ. 14 కోట్లు, శాటిలైట్ రైట్స్ రూ. 4 కోట్లు, ఆడియో రూ. 3 కోట్లు పలికాయి.
ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి పాపులర్ మలయాళ మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తుండటంతో ఆల్బమ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.






# నాని తల్లిగా.. బాలీవుడ్ బ్యూటీ!

## 'ఎల్లమ్మ' తర్వాత.. మరోసారి తెలుగులో


అవార్డ్ విన్నింగ్ యాక్ట్రస్ గా సోనాలి కులకర్ణి కి జాతీయ స్థాయిలో మంచి పేరుంది. మరాఠీ, హిందీ, గుజరాతీ, తమిళ, ఇంగ్లీష్ చిత్రాలలో నటించిన సోనాలీ కులకర్ణి ఏ పాత్ర చేసినా అందులోకి పరకాయ ప్రవేశం చేస్తుంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్' మూవీలో సోనాలి కులకర్ణి కీలక పాత్రను పోషిస్తోంది. నవంబర్ 3 సోనాలి కులకర్ణి పుట్టిన రోజు. ఈ సందర్భంగా 'ది ప్యారడైజ్' మేకర్స్ ఆమెకు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఓ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సినిమా నుండి వచ్చిన 'రా స్టేట్ మెంట్' గ్లింప్స్ కు సోనాలి కులకర్ణి ఇచ్చిన వాయిస్ నూ ఎవ్వరూ అంత తేలికగా మర్చిపోరు. ఓ పెక్యులర్ మాడ్యుల్ లో సోనాలి కులకర్ణి 'రా' గా చెప్పిన డైలాగ్స్ డైనమేట్ మాదిరి పేలాయి. ఆ గ్లింప్స్ లోని వాయిస్ ను వింటే... నాని తల్లి పాత్రను సోనాలి కులకర్ణి చేస్తోందనే విషయం బోధపడుతుంది. ఇందులో ఆమె పాత్ర కూడా అద్భుతంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు.
చాలామంది సోనాలి కులకర్ణి నటిస్తున్న తొలి తెలుగు సినిమా 'ది ప్యారడైజ్' అనుకుంటారు కానీ ఆమె చాలా కాలం క్రితమే తెలుగులో మోహన్ కోడా స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'ఎల్లమ్మ'అనే చిత్రంలో నటించింది. ఆ సినిమాలో నాజర్, రేవతి కీలక పాత్రలు పోషించారు.
ఇక 'ది ప్యారడైజ్' విషయానికి వస్తే... ఎస్.ఎల్.వి. సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ప్రొడ్యూస్ చేస్తున్న ఈ మూవీలో మరో కీలక పాత్రను విలక్షణ నటుడు మోహన్ బాబు చేస్తున్నాడు. అవినాశ్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరిస్తున్న ఈ సినిమా వచ్చే యేడాది మార్చి 26న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో విడుదల కానుంది.

# బుట్టబొమ్మ.. మళ్లీ ఛాన్స్ పట్టిందమ్మా

అందాల బుట్టబొమ్మ పూజా హెగ్డే వేగం పెంచింది. ఐరెన్ లెగ్ నుంచి బయటకు రావడానికి చాలా అంటే చాలా కష్టపడుతుంది. ఈ ఏడాది రెట్రో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అది ఆశించిన ఫలితాన్ని దక్కించుకోలేకపోయింది. ఆ తరువాత కూలీ సినిమాలో మోనికా సాంగ్ తో రచ్చ చేసిన పూజా.. ఎలాగైనా ఒక్క సినిమాతోనైనా హిట్ అందుకోవాలని గట్టి ప్రయత్నాలు చేస్తుంది. అందుకు తగ్గట్లే అవకాశాలను కూడా అందుకుంటుంది.
ఇప్పటికే విజయ్ సరసన జన నాయకుడు సినిమాలో నటిస్తున్న పూజా.. ఈ మధ్యనే దుల్కర్ సల్మాన్ సినిమాలో ఛాన్స్ పట్టేసింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. ఇక ఈ రెండు సినిమాలు కాకుండా కాంచన 4 లో కూడా ఛాన్స్ పట్టేసింది. ఇక ఇప్పుడు మరో లక్కీ ఛాన్స్ ను కూడా అందుకుంది పూజా. వరుస విజయాలతో దూసుకుపోతున్న కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ తో కూడా పూజా రొమాన్స్ చేయడానికి సై అంది.

ఈ ఏడాది కుబేర, ఇడ్లీ కొట్టు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాలను అందుకున్న ధనుష్ ప్రస్తుతం తన 55 వ చిత్రంతో బిజీగా ఉన్న విషయం తెల్సిందే. అమరన్ సినిమాతో తెలుగు, తమిళ్ ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసిన డైరెక్టర్ రాజ్ కుమార్ దర్శకత్వంలో ధనుష్ తన 55 వ చిత్రం చేస్తున్న విషయం తెల్సిందే. ఈ మధ్యనే పూజా కార్యక్రమాలను కూడా పూర్తిచేసుకున్న ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా సెలెక్ట్ అయ్యిందని తెలుస్తోంది. త్వరలోనే మేకర్స్ పూజా పేరును అధికారికంగా తెలపనున్నారట. మరి వరుస సినిమాలను లైన్లో పెట్టిన బుట్టబొమ్మ ఎలాంటి విజయాలను అందుకుంటుందో చూడాలి.

# గుమ్మడి నర్సయ్య గా శివన్న మెప్పిస్తారు





ఓ వ్యక్తి జీవిత చరిత్రను తెరపైకి తీసుకు రావడం అంటే అంత సాధారణమైన విషయమేమీ కాదు. పైగా ఓ రాజకీయ నాయకుడు.. అజాత శత్రువు.. నిజాయితీ పరుడు.. ప్రజల కోసం బతికే నాయకుడైన గుమ్మడి నర్సయ్య లాంటి వ్యక్తి చరిత్రను తెరపైకి తీసుకు వస్తుండటం సాహసం అనే చెప్పాలి. ఆ సాహసాన్ని యంగ్ డైరెక్టర్ పరమేశ్వర్ హివ్రాలే చేస్తున్నారు. 'గుమ్మడి నర్సయ్య'గా కరుణాడ చక్రవర్తి శివ రాజ్ కుమార్ కనిపించబోతోన్నారు. కొన్ని రోజుల క్రితం రిలీజ్ చేసిన 'గుమ్మడి నర్సయ్య' మోషన్ పోస్టర్ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. గుమ్మడి నర్సయ్య పాత్రలో శివ రాజ్ కుమార్ ఎలా కనిపిస్తారు? ఏ మేరకు ఆకట్టుకుంటారు? అని అంతా అనుకున్నారు. గుమ్మడి నర్సయ్య పాత్రకు శివన్న ప్రాణం పోసేందుకు సిద్దంగా ఉన్నారని లుక్ చూస్తే అర్థమైంది. తాజాగా ఈ మోషన్ పోస్టర్‌ను చూసిన కృష్ణం రాజు భార్య శ్యామలా దేవీ దర్శకుడిని ప్రశంసలతో ముంచెత్తారు.
ఆమె మాట్లాడుతూ 'లుక్ ఎక్సలెంట్‌గా ఉంది.. ఈ మోషన్ పోస్టర్ చూస్తేనే సినిమా ఎలా ఉండబోతోందో అర్థం అవుతోంది.. ఎన్ని అవార్డులు వస్తాయో తెలుస్తోంది.. గుమ్మడి నర్సయ్యగా శివ రాజ్ కుమార్ గారు ప్రాణం పెట్టి నటిస్తున్నట్టుగా కనిపిస్తోంది.. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్' అని అన్నారు.
ఎన్. సురేష్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ని నిర్మించబోతోన్నారు. ఈ చిత్రానికి కెమెరామెన్‌గా సతీష్ ముత్యాల, సంగీత దర్శకుడిగా సురేష్ బొబ్బిలి, ఎడిటర్‌గా సత్య గిడుటూరి పని చేస్తున్నారు. త్వరలోనే మూవీకి సంబంధించిన ఇతర ఆర్టిస్టులకి సంబంధించిన విషయాల్ని ప్రకటించనున్నారు.

# రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో అలోవెరా జ్యూస్ తాగితే జరిగేదేంటి?

అలోవెరా లేదా కలబంద మొక్క భారతీయుల చాలా ఇళ్లలో ఉంటుంది. దీన్ని అలంకరణలో భాగంగా కొందరు వాస్తు కోసం మరికొందరు పెంచుతుంటారు. కానీ కలబంద మొక్కను ఆరోగ్య పరంగా, చర్మ సంరక్షణలో భాగంగా కూడా ఉపయోగిస్తారు. ప్రతిరోజూ ఉదయాన్నే అలోవెరా జ్యూస్ తాగితే కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుంటే..



**బరువు..**

అలోవెరా జ్యూస్ ను ఉదయాన్నే తాగితే బరువు తగ్గడంలో అద్భుతంగా సహాయపడుతుంది. కలబందలో క్యాలరీలను బర్న్ చేసే సమ్మేళనాలు జీవక్రియను వేగవంతం చేస్తాయి. కలబందలో ఉండే డిటాక్సిఫైయింగ్ గుణాలు ప్రేగులను శుభ్రపరుస్తాయి. ఉబ్బరం సమస్యను తగ్గించడం ద్వారా పొట్టను సాధారణ స్థితిలో ఉంచుతాయి. తరచుగా మలబద్ధకంతో బాధపడేవారికి మంచి మోషన్ మెడిసిల్ లాగా సహాయపడుతుంది. బరువును సులభంగా తగ్గిస్తుంది.

**చర్మం..**

మెరిసే చర్మం కావాలి అంటే అలోవెరా జ్యూస్ తాగాలి. అలోవెరా జ్యూస్ శరీరాన్ని శుద్ధి చేస్తుంది. మొటిమలు, మచ్చలు లేని చర్మం అలోవేరా జ్యూస్ తీసుకోవడం ద్వారా సాధ్యమవుతుంది. చర్మం మీద ముడుతలు లేకుండా మృదువుగా ఉంచుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. ఉదయాన్నే అలోవెరా జ్యూస్ తాగడం వల్ల చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంటుంది.

**జీర్ణక్రియ..**

అలోవెరా జ్యూస్ ప్రేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉదయాన్నే అలోవెరా జ్యూస్ తీసుకుంటే రోజంతా ఎలాంటి జీర్ణ సమస్యలు రాకుండా సహాయపడుతుంది. యాసిడ్ రిఫ్లక్స్, ప్రకోప ప్రేగు సింద్రోమ్ వంటి ఇతర జీర్ణశయాంతర సమస్యలు ఉన్న వ్యక్తులకు ఇది చక్కని ఔషధంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే ఎంజైమ్ లు కొవ్వులను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి. ఆహారం నుండి పోషకాలను గ్రహించడంలో కూడా అలోవెరా పనిచేస్తుంది. అలోవెరాలో శరీరానికి చలువ చేసే గుణాలు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి కడుపు ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి.

**హైడ్రేట్..**

శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో అలోవెరా సహాయపడుతుంది. శరీరం కోల్పోయిన ఎటలక్ట్రోలైట్ లను తిరిగి భర్తీ చేయడంలో అలోవెరా జ్యూస్ సహాయపడుతుంది. వర్కౌట్స్ సమయంలో శక్తివంతంగా, రిఫ్రెష్ గా ఉండటానికి అలోవెరా జ్యూస్ చక్కని ఎంపిక.


**రోగనిరోధక వ్యవస్థ..**

తరచుగా అనారోగ్యాలతో ఇబ్బంది పడేవారు ప్రతిరోజూ అలోవేరా జ్యూస్ తాగుతుంటే రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. విటమిన్–సి, బి12, విటమిన్–ఇ కలబంద జ్యూస్ లో సమృద్ధిగా ఉంటాయి. కలబందలో ఉండే ఫోలిక్ యాసిడ్ శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. ఫ్రీ రాడికల్స్ నుండి శరీర కణాలను కాపాడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# చక్కని ఆరోగ్యానికి అద్భుతమైన అలవాటు.. రాత్రి సమయంలో ఇదొక్కటి ఫాలో అయ్యారంటే మ్యాజిక్కే..!

ఈ మధ్యకాలంలో ఆరోగ్యం గురించి పెరిగినంత అవగాహన మరే విషయంలోనూ పెరగలేదు అనేది నమ్మి తీరాల్సిన వాస్తవం. తీసుకునే ఆహారం నుండి అలవాట్లు, జీవనశైలి విషయంలో చాలా మంది సీరియస్ గా ఉంటున్నారు. డబ్బు కంటే ఆరోగ్యమే ముఖ్యమని, ఆరోగ్యాన్ని సంపాదించుకునే పనిలో పడ్డారు. ఆరోగ్యం మెరుగ్గా ఉండటం కోసం చాలామంది కష్టపడుతుంటారు. కానీ సింపుల్ మార్పు చేసుకోవడం వల్ల ఆరోగ్యం భేషుగ్గా ఉంటుంది. కేవలం ఒకే ఒక్క అలవాటును రోజూ ఫాలో అయితే చాలట. అదేంటో తెలుసుకుంటే..



**రాత్రి భోజనం..**

ఉదయం అల్పాహారంతో రోజు మొదలవుతుంది. రాత్రి భోజనంతో ముగుస్తుంది. ఉదయం, మధ్యాహ్నం ఆహారం ఎక్కువగా తీసుకున్నా పనులు చేయడం, అటు ఇటూ తిరగం చేస్తుంటారు కాబట్టి అల్పాహారం భోజనం ఆరోగ్యాన్ని పాడుచేసే అవకాశాలు తక్కువ కానీ రాత్రి భోజనం మాత్రం ఆరోగ్యానికి గండి పెడుతుంది.
రాత్రి భోజనం ఆలస్యంగా చేసేవారికి ఆరోగ్య సమస్యలు కూడా ఎక్కువగా ఉంటాయట. ప్రతి రోజూ రాత్రి తొందరగా భోజనం చేస్తే కలిగే లాభాలేంటో తెలుసుకుంటే..

**జీర్ణవ్యవస్థ..**

రాత్రి భోజనం తొందరగా పూర్తి చేస్తే ఆహారం జీర్ణం కావడానికి తగినంత సమయం లభిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థకు విశ్రాంతిని ఇస్తుంది. నిద్ర బాగా పడుతుంది.

**బరువు..**

రాత్రి తొందరగా ఆహారం తింటే ఆహారం శక్తిగా మారే చర్య చురుగ్గా ఉంటుంది. అదే ఆహారం ఆలస్యంగా తీసుకుంటే తిన్న ఆహారం శక్తిగా మారడానికి బదులుగా కొవ్వుగా మారి శరీరంలో పేరుకుపోతుంది. ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది.

**మధుమేహం..**

ఆహారం తొందరగా తీసుకుంటే.. పడుకునే లోపు తిన్న ఆహారంలో చక్కెరలు శరీరంలో ప్రాసెస్ అవుతాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారికి ఈ అలవాటు చాలా మంచిది.

**గుండెపోటు..**

రాత్రి సమయంలో ఆహారం ఆలస్యంగా తింటే రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది.

**కడుపు సమస్యలు..**

రాత్రి తొందరగా ఆహారం తింటే పడుకునేలోపు ఆహారం జీర్ణమై కడుపు తేలికగా ఉంటుంది. కానీ ఆహారం ఆలస్యంగా తీసుకుంటే ఆహారం సరిగా జీర్ణం కాదు. అజీర్తి వంటి సమస్యలు ఏర్పడతాయి. కడుపులో యాసిడ్ లు, ఎసిడిటీ వంటి సమస్యలు కూడా పెరుగుతాయి.

**(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)**

# జామ ఆకులతో టీ తయారు చేసుకుని తాగితే జరిగేదేంటి? మీకు తెలియని నిజాలివి..!

జామ పండ్లను పేదవాడి యాపిల్ గా పిలుస్తారు. యాపిల్ పండ్లలో ఉండే పోషకాలన్నీ దాదాపు జామ పండ్లలో కూడా ఉంటాయి. ఈ కారణంగా ఇవి యాపిల్ పండ్లతో సమానమైన ప్రయోజనాలు చేకూరుస్తాయి. అయితే జామ పండ్లు మాత్రమే కాదు.. జామ ఆకులు కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. జామ ఆకుల్లో విటమిన్ సి వంటి యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. చాలా మంది గ్రీన్ టీ, పుదీనా టీ వంటివి తాగుతూ ఉంటారు.. కానీ జామ ఆకులతో టీ తయారు చేసుకుని తాగితే షాకింగ్ ఫలితాలు ఉంటాయని ఆహార నిపుణులు అంటున్నారు. ఒక పాత్రలో కొన్ని నీరు పోసి అందులో జామ ఆకులను వేసి బాగా మరిగించాలి. దీన్ని ఫిల్టర్ చేసి తాగాలి. జామ ఆకుల టీ తాగితే కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుంటే..



**చెడు కొలెస్ట్రాల్..**

చెడు కొలెస్ట్రాల్ చాలా అనారోగ్యాలకు కారణం అవుతుంది. కొలెస్ట్రాల్ అవసరానికి మించి పెరిగితే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి జామ ఆకుల టీని తాగవచ్చు.

**డయేరియా..**

విరేచనాలు అయినప్పుడు జామ ఆకుల టీ తాగవచ్చు. జామ ఆకు టీ అతిసారం వల్ల వచ్చే కడుపు నొప్పిని తగ్గిస్తుంది. ఖాళీ కడుపుతో దీన్ని తీసుకోవడం వల్ల మరిన్ని ప్రయోజనాలు లభిస్తాయి.

**బరువు..**

అధిక బరువుతో ఇబ్బంది పడేవారు బరువు తగ్గడానికి జామ ఆకులతో టీ తయారు చేసి తాగవచ్చు. జామ ఆకుల టీ తాగడం వల్ల పొడుచుకు వచ్చిన పొట్ట కూడా తగ్గే అవకాశాలు ఉన్నాయి. ఇది జీవక్రియను కూడా పెంచుతుంది.

**దగ్గు, జలుబు..**

జామ ఆకుల టీ తీసుకోవడం వల్ల జలుబు దగ్గు నుండి ఉపశమనం ఉంటుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ సి, ఐరన్ గుణాలు సీజనల్ ఇన్ఫెక్షన్లతో పోరాడుతాయి. జామ ఆకు టీ గొంతు, ఊపిరితిత్తులు, శ్వాసనాళాలను శుద్ధి చేస్తుంది.

**చర్మం, జుట్టు..**

చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో జామ ఆకులు ప్రభావవంతంగా ఉంటాయి. జామ ఆకులు ముఖ కండరాలను బిగించడంలో కూడా ప్రభావాన్ని చూపుతాయి. ఇది మాత్రమే కాకుండా ఈ ఆకుల టీ వల్ల జుట్టు కూడా ఆరోగ్యంగా మారుతుంది. జామ ఆకు టీలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల జుట్టు ఒత్తుగా పెరుగుతుంది

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.


# మీ డైట్‌లో వెల్లుల్లి చేరితే.. ఎన్ని లాభాలో తెలుసా?

**ఇంటర్నెట్ డెస్క్,నేటిధాత్రి:**

మారుతున్న కాలానికి తగ్గట్లు మనిషి జీవనశైలిలో కూడా మార్పులు వస్తున్నాయి. చెడు జీవనశైలి మన శరీరంలోని అనేక భాగాలను ప్రభావితం చేస్తుంది. మధుమేహం నుంచి అధిక కొలెస్ట్రాల్ ముప్పు పెరుగుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగితే గుండెపోటు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంటుంది. కొలెస్ట్రాల్‌ను నియంత్రించడానికి ముందుగా మీ ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి. ఇందుకోసం కొన్ని కూరగాయలు, ఆయుర్వేద చిట్కాలను మీ దినచర్యలో భాగంగా చేసుకోవాలి. తద్వారా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీనికి వెల్లుల్లి  చాలా ఎఫెక్టివ్ రెమెడీ. మీ ఆహారంలో పచ్చి వెల్లుల్లిని చేర్చుకోండి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి ట్రైగ్లిజరైడ్‌లను పెంచుతుంది. అధిక రక్తపోటును నియంత్రించడంలో వెల్లుల్లి సాయపడుతుంది. వెల్లుల్లి నేరుగా తినడానికి ఇష్టం లేకపోతే ఊరగాయతో లాగించేయండి.

**వెల్లుల్లిని ఎలా తినాలి**

అధిక కొలెస్ట్రాల్ ఉన్న రోగి ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని సులభంగా నమిలి తినవచ్చు. రుచి చేదుగా అనిపిస్తే, ఆ తర్వాత కొంచెం నీరు తాగవచ్చు. ఇలా వెల్లుల్లి తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. పచ్చి వెల్లుల్లిలో అల్లిసిన్ అనే మూలకం ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. వెల్లుల్లి రక్తాన్ని పలుచగా చేస్తుంది. ఇది శరీరంలో రక్త ప్రసరణను



మెరుగుపరుస్తుంది. గుండెపై ఒత్తిడిని తగ్గిస్తుంది. గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం కూడా తగ్గుతుంది.

**వెల్లుల్లి, తేనె తింటే..**

వెల్లుల్లి రుచి కొద్దిగా చేదుగా ఉంటుంది. కాబట్టి పచ్చి వెల్లుల్లిని తినడానికి ఇబ్బంది పడే వారు తేనెతో కలిపి తినవచ్చు. ఇందుకోసం వెల్లుల్లి రెబ్బను తేనెలో ముంచి తీసుకోవాలి. తద్వారా వెల్లుల్లి చేదు తగ్గుతుంది. పచ్చి వెల్లుల్లిని తినడం వల్ల మీరు అన్ని రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందుతారు. కావాలంటే వెల్లుల్లిని తరిగి అందులో తేనె కలిపి వారం రోజుల పాటు బాక్సులో నిల్వ చేసుకోవచ్చు. అలా వారమంతా సులభంగా తినవచ్చు.

# పప్పు దాన్యాల పెద్దన్న

శనగలు పప్పు దినుసులలో పెద్దన్నలాంటివి. వీటిది 7,500 ఏండ్ల ఆహార చరిత్ర. ప్రపంచమంతటా విస్తృతంగా వినియోగంలో ఉన్నాయి. వీటిలో దేశి (బెంగాల్‌గ్రామ్ లేదా కాలాచనా), కాబూలీ (తెల్ల శనగలు లేదా నైలాన్ శనగలు) అని రెండు రకాలు. ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, ఫైబర్‌తో సమృద్ధమైన శనగలు శక్తి భాండాగారాలు.

**రకరకాలుగా..**


వారంలో మూడుసార్లు ఉడికించిన శనగలు తినాలి. మామూలువి, కాబూలీ రకానివి మార్చిమార్చి ప్రయత్నించవచ్చు. అన్నం, చపాతీలకు శనగల కూర గొప్ప జోడీ. చోలే చావల్ అంటే అందరికీ నోరూరుతుంది. సలాడ్లు, సూపుల్లో కూడా శనగలు కలుపుకోవచ్చు. ఆలివ్ నూనె చిలకరించి వేయించుకుని ఆరగించవచ్చు. మొలకెత్తిన శనగల నుంచి పోషకాలు అపారంగా అందుతాయి.

**గుండెకు అండ**

ఫైబర్ అధికం కాబట్టి, గుప్పెడన్ని శనగలు తింటే చాలాసేపటి వరకు కడుపు నిండిన అనుభూతి ఉంటుంది. ఒక్కసారి శనగలు తిన్నామంటే ఆ తర్వాత ఇతర ఆహార పదార్థాల మీదికి అంత తొందరగా మనసు మళ్లదు. వీటిలోని ఫైబర్ శరీరంలోని కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్‌ను తగ్గిస్తుంది. అలా గుండె ఆరోగ్యానికి శనగలు చాలామంచివి. ఈ విషయంలో కాబూలీ శనగల కంటే మామూలువే మెరుగ్గా ఉంటాయి. ఫైబర్ ఎక్కువ, రక్తంలో చక్కెర స్థాయిలు పెంచే ట్లగ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ కాబట్టి మామూలు శనగలు మధుమేహం ఉన్నవాళ్లకూ మంచివే.

**యాంటీఆక్సిడెంట్స్ నిధులు**

విటమిన్–సి, ఇ, యాంటీ ఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్‌లతో సమృద్ధమైన శనగల్లో ఫైటోన్యూట్రియెంట్లు కూడా ఎక్కువే. ఒక కప్పు శనగల్లో



దాదాపు 40 మిల్లీగ్రాముల మాంగనీస్ ఉంటుంది. రోజువారీ మాంగనీస్ అవసరాల్లో ఇది సగం. ఈ విషయంలోనూ మామూలు శనగలే ముందుంటాయి. ఇంకా  నిద్రలేమితో బాధపడే వారికి శనగలు మంచి నిద్రకు భరోసా ఇస్తాయి.

**స్త్రీల నేస్తం**

శనగల్లో ఉండే ఫైటో ఈస్ట్రోజెన్స్ ఆస్టియోపోరోసిస్ (ఎముకలు గుల్లబారడం), రొమ్ము క్యాన్సర్ నుంచి రక్షణను ఇస్తాయి. మనం శనగలు తిన్న తర్వాత వీటిలో ఉండే ఫైబర్ పొట్టలో కిణ్వ ప్రక్రియకు గురవుతుంది. బ్యూటీరేట్ అనే ఫ్యాటీ యాసిడ్‌గా మారుతుంది. క్యాన్సర్ కణాలు తమంతట తామే విచ్ఛిన్నం అయ్యేందుకు ఈ బ్యూటిరేట్ దోహదపడుతుంది. ఈ రకంగా శనగలు క్యాన్సర్ నుంచి మనల్ని కాపాడతాయి.

# గర్భాశయ నొప్పితో బాధపడుతున్నారా.. ఇలా చేస్తే క్షణాల్లో తగ్గిపోతుంది

ప్రస్తుతం బిజీ లైఫ్‌స్టైల్ వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యలలో ఒకటి గర్భాశయ నొప్పి(%జవతీజఱఎఝశ్రీ్ఖుఱఅ%). దీనివల్ల మెడ, భుజాలు దృఢంగా మారతాయి.గంటల తరబడి ఒకే భంగిమలో కూర్చోవడం లేదా పని చేయడం వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పడుతుంది. ఈ నొప్పి సకాలంలో తగ్గకపోతే అది వెన్ను, నడుముకు చేరుతుంది. గర్భాశయ నొప్పి వెన్నుపూస చుట్టూ నరాల కుదింపునకు కారణమవుతుంది. ఇది చేతులు, కాళ్ళు బలహీనపడేలా చేస్తుంది. గర్భాశయ నొప్పికి గల కారణాలేంటో, దాన్ని నివారించడానికి ఏం చేయాలో తెలుసుకుందాం.



**గర్భాశయ నొప్పికి ప్రధాన కారణాలు**

ఒకే దగ్గర కూర్చొని ఎక్కువ గంటలు పని చేయడం
చాలాసేపటి వరకు తల వంచుకుని కూర్చుని ఉండటం
వయసు పెరిగినా.. బరువులు ఎత్తడం
దిండు ఎత్తుగా ఉండటం. ఇష్టానుసారం నిద్రపోవడం
గాయం లేదా ప్రమాదం
నిద్రపోతున్నప్పుడు మెడను తప్పుడు పొజిషన్‌లోఉంచడం

**గర్భాశయ నొప్పి లక్షణాలు**

మెడలో తీవ్రమైన నొప్పి
భుజాలు, వీపునకు దద్దుర్లు వ్యాపిస్తాయి
మెడ కదిలించేటప్పుడు నొప్పి
మెడలో వాపు, దృఢంగా మారడం
మెడ నొప్పి తలపోటుకు దారితీయడం
నివారించడానికి చిట్కాలు
నిరంతరం ఒకే భంగిమలో కూర్చోవడం మానేయాలి
పని సమయంలో మీ మెడను తిప్పుతూ ఉండండి
దిండ్లు ఉపయోగించకూడదు
నొప్పి ఉన్న ప్రాంతంలో సున్నితంగా మసాజ్ చేయాలి
మెడ వ్యాయామాలు, యోగా చేయాలి

సమస్య పెరుగుతూ నొప్పి తీవ్రంగా ఉంటే వైద్యుడిని సంప్రదించండి. ఫిజియోథెరపీ అవసరమైతే డాక్టర్ చెబుతాడు. ఈ చికిత్స నొప్పిని, వాపును కూడా తగ్గిస్తుంది. అయితే ఒకే చోట చాలా సేపు కూర్చోవడం, మెడను తిప్పకపోవడం ప్రమాదం. తరచూ మెడను తిప్పుతు ఉండాలి. యోగాసనాలు కూడా వేయాలి. ప్రతిరోజూ ప్రత్యేక యోగా, వ్యాయామాలు చేయడం ద్వారా గర్భాశయ నొప్పిని తగ్గించవచ్చు. మెడ రొటేషన్ వ్యాయామాలు నొప్పి నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి.

# జూబ్లీహిల్స్ గెలుపోటములతో ఒరిగేదేమిటి ?

దెస్క్, నేటిధాత్రి:
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇప్పుడు దూడు పార్టీలకు సవాల్‌గా మారింది. ఈ రాష్ట్రంలో రెండు పార్టీల పాలన ముచ్చటను ప్రజలు చూశారు. ఇక బిజెపి పాలన ఎలా ఉంటుందో పెద్దగా చెప్పనక్కరలేదు. అయినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎవరు గెలిచినా పెద్దగా పొడిచేదేమీ లేదు. కాకపోతే రాజకీయ పార్టీలు ఈ ఎన్నికను సవాల్‌గా తీసుకుంటున్నాయి. దీంతో ఇక్కడ పోటీ ప్రతిష్టాతకంగా మారింది. గెలవాలని కాంగ్రెస్, మళ్లీ గెలవాలని బిఆర్ఎస్, గెలిస్తే సత్తా చాటొచ్చని బిజెపిలు తహతహలాడుతున్నాయి. ఈ ఉప ఎన్నిక ఫలితం తో ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు ఉండదు. అలాగే రాజకీయంగా కూడా పెద్దగా వచ్చే మార్పుల ఏవీ ఉండకపోవచ్చు. ఈ ఉపఎన్నికలో ఇచ్చే తీర్పు మీద యావత్ తెలంగాణ రకరకాలుగా విశ్లేషణలు చేయడానికి ఉపయోగపడుతుంది. ఫలితం తరవాత ఎవరి విశ్లేషణలు వారికి ఉంటాయి. ముఖ్యంగా బిఆర్ఎస్ పదేండ్ల పాలనకు, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య తేడాను విశ్లేషించే అవకాశం వస్తుంది. అలాగే జూబ్లీహిల్స్ ఓటర్లు విజ్ఞత ప్రదర్శించినా ఈ ముగ్గురిలో ఎవరో ఒకరికి ఓటేయక తప్పదు. తెలంగాణ సమాజం కూడా ఈ ఉప ఎన్ని ఫలితంలో ఏదో జుగుతుందని ఆశించడం లేదు. ఇది కేవలం రాజకీయ పార్టీలు తమ బలాబలాలను విశ్లేషించుకోవడానికి, పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడానికి పనికి వస్తుంది. ఈ ఉప ఎన్నిక కేవలం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన ఎన్నికగా గుర్తించాలి.. మొత్తం తెలంగాణ రాజకీయాలను మలుపుతిప్పే ఎన్నిక అస్సలు కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ రెండేండ్ల పాలన మీద జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు ఉండబోతుందన్న వాదనల్లో నిజం కడా లేదు. ఎందుకంటే అక్కడున్న మూడు పార్టీల్లో ఒకరిని గెలపించక తప్పదు. ప్రభుత్వ విధానాన్ని తెలియజెప్పే ఎన్నికగా అస్సలు చూడడానికి లేదు. పేద,




ధనిక, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వం మీద ఆగ్రహం ఉంటేగింటే రోడ్ల మీదికి వచ్చి నిరసన తెలియజేయడం చూస్తున్నాం. అలా నిరసనలు తెలియ చేస్తున్న వారికి ఈ ఎన్నికల్లో ఓటేసే వారికి మధ్య సారూప్యం ఉండదు. ఉపఎన్నికలు లేదా ఇతర ఎన్నికల్లో తమ ఓటు ద్వారా ఒక బలమైన సందేశం ఇచ్చే అవకాశం అన్నది గతం. ఇప్పుడు ప్రజలు కూడా మారారు. ఎవరు డబ్బులు ఇస్తే వారికి ఓటేస్తున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనకు, రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న తేడా ఏమిటనే దానిమీద ఈ ఉప ఎన్నిక ఫలితాన్ని చూపి నిర్ణయించలేదం. తెలంగాణ రాజకీయాలపై ఇప్పటికే ప్రజల్లో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతున్నది. కాంగ్రెస్ అయినా, బిజెపి అయినా ప్రజల్ల గణనీయమైన మార్పులు తెచ్చే అవకాశాలు కనిపించడం లేదు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. దుబరా ఖర్చులతో రాష్ట్రాన్ని దివాలా తీయించారు. అనేక పథకాలతో డబ్బుల పందేరం చేశారు. సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్తు సహా అన్ని రంగాల్లో పంపకాల మీద కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారించారు. తన పాలన కాలంలో తెలంగాణను పూర్తిగా దోపిడీ చేసయడంపైనే ఫోకస్ చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయిం బర్స్‌మెంట్ పథకాలను గుదిబండగా మార్చారు. డబ్బుల సకాలంలో చెల్లించకపోవడంతో ఇప్పుడు వారు ఆందోళనకు దిగారు. కాళేశ్వరం, పాలమూరు, సీతారామ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి కంట్రాక్టర్లకు దోఇపెట్టారు. తద్వారా సొంత లాభం చూసుకున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకుల విద్యాలయాలు, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు, గొర్రెలు, చేప పిల్లల పంపిణీ వంటి పథకాలు దుబరాఆ పథకాలుగా,దోపిడీ పథకాలుగా నిలిచాయి.ఇక ఇవన్నీ గమనించే ప్రజలు బిఆర్ ఎస్‌ను దూరం పెట్టారు. కాంగ్రెస్ వచ్చి కూడా పెద్దగా ఒరగబెట్టిందేమీ లేదు. ఆరు గ్యారెంటీల పేరుతో అలవికాని హామీలివ్వడంతో గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు కూడా పెద్దగా ప్రజల జీవితాలను మార్చలేకపోతున్నాయి. అప్పనంగా దోచిపెట్టే నడదు బదిలీ పథకాలతో ఓట్ల వేటలో పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో కాలయాపన చేస్తోంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇద్దిర పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గురుకుల విద్యాలయాల నిర్వహణలో ఘోర వైఫల్యాలను చూస్తున్నాం. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక శాఖలో బిల్లుల మంజూరు విషయంలో పర్సంటేజీల గురించి కథలు కథలుగా చెప్పుకునే పరిస్థితి వచ్చింది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నేపథ్యం గురించి పలు విమర్శలు ప్రచారంలో ఉన్నయి. బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నా వారు గెలిచి చేసేదేమీ లేదు. ప్రధానంగా ఈ రెండేండ్ల కాంగ్రెస్ పాలన చూసిన తర్వాత, అద్భుతంగా నడుస్తున్న కేసీఆర్ పాలనను దూరం చేసుకున్నామనే భావన తెలంగాణ ప్రజల్లో కలుగుతున్నదని, అందువల్ల తమకే మళ్లీ ఓటాయని బిఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఓటర్లు ఇంకా చైతన్యాన్ని ప్రదర్శించి ఓటేయాల్సి ఉంది.ఎవరికి వేసినా ముగ్గు రు మాత్రమే కనిపిస్తున్నారు.ఈ మూడు పార్టీలు చెల్లని పార్టీలని తేలిపోయింది. అందువల్ల ఇక్కడ ఎవరు గెలిచినా, ఆయా పార్టీలకు తప్ప ప్రజలకు లాభం లేదు.



# బాధ్యులు ఎవరు

- కాశీబుగ్గ ఘటనలో ప్రభుత్వం ఎందుకు ఉదాసీనంగా ఉంది
- ముందే పోలీసులు ఎందుకు రాలేదు
- ప్రజల్లో ఇప్పుడు ఇదే చర్చ

శ్రీకాకుళం, నేటిధాత్రి:
శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరాలయం ఘటనలో నేరం నిర్వాహకు లపై తోసేసి చేతులు దులుపుకున్న యంత్రాంగం తీరు సరికాదు. సాధారణంగా జన సమూహాలు పోగయ్యేచోట ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుంది. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ చర్యలకి ఎన్నోసార్లు ఎంతోమంది ఇబ్బందులు పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక ఆలయాల్లో జరిగే విశేష క్రతువులప్పుడు పాలకుల ఆదేశాలతో అధికారులు తమ సిబ్బందిని సమాయత్తం చేయడం కనిపిస్తుంది. కనీ ఇక్కడ అలాంటిదేమీ జరగలేదు. అది ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే ఆలయం. కార్యక్రమం గురించి మాకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. కాబట్టే ఈ ప్రమాదం జరిగిందని చేతులు దులుపుకోవడం ప్రజా సంరక్షణ పట్ల పాలకుల చిత్తశుద్ధికి అద్దం పడుతోంది. తిరుపతి ఘటన మరువక ముందే తాజాగా శ్రీకాకుళం లోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో దారుణం జరిగింది. మృతులంతా మహిళలు, పిల్లలు, వృద్ధులు. నిర్వాహకుల అలసత్వం, ప్రభుత్వ వైఫల్యం ఈ ఘటనలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. 2 ఎకరాల సొంత భూమిలో హరిముకుంద్ పండా ఈ ఆలయాన్ని ప్రారంభించారు. 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.20 కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించారు. ఈ ఏడాది మే నుండే ఇక్కడ దర్శనాలు మొదలయ్యాయి. ఇంత తక్కువ సమయంలోనే ఆలయానికి ఇంత జనం పోటెత్తడానికి కారణమేంటి? 2 నుండి 3 వేల లోపు భక్తులకి మాత్రమే అవకాశమున్న ఆలయానికి 15 వేలకి మించి జనాలు ఎలా వచ్చారన్నది ముఖ్యం. శనివారం కార్తీక ఏకదాశి పర్వదినాన వేంకటేశ్వరున్ని దర్శించుకుంటే మీకు?' అంటూ సోషల్‌మీడియాలో విపరీత ప్రచారం చేశారు. ఆలయ నిర్మాణం గురించి గతంలో అనేకసార్లు విశేషంగా ప్రస్తావించారు. దీంతో స్వల్ప కాలంలోనే ఈ ఆలయం చిన్న తిరుపతిగా ప్రసిద్ధిలోకి వచ్చింది. ఇప్పుడు 'పవిత్ర దినం' అన్న ముద్ర అదనంగా తోడైంది. ఫలితంగా చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు, పిల్లలు, వృద్ధులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఇంత విస్తృతంగా ప్రచారం చేసిన ఆలయ నిర్వాహకులు అందుకు తగిన స్థాయిలో పటిష్ట భద్రత ఏర్పాటు చేయలేదు. కనీసం ప్రైవేటు వాలంటీర్లతో రక్షణ చర్యలు కూడా చేపట్టలేదు. చివరకు పోలీసులకు కూడా సమాచారం ఇవ్వలేదు. దీంతో తొక్కిసలాట జరిగి 9మంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదం దానంతట అదే వచ్చిపడింది కాదు. నిర్వాహకులు, యంత్రాంగ లోపం ప్రధానంగా కనిపిస్తున్నాయి. వేకువజాము నుండే భక్తుల తాకిడి ఎక్కువైంది. అప్పటివరకు సందడిసందడిగా ఉన్న ఆలయ ప్రాంగణంలో ఒక్కసారిగా సంభవించిన అనుకోని ప్రమాదంతో భీకర ఆర్తనాదాలు చుట్టుముట్టాయి. ఏడుపులు, పెడబొబ్బలతో జనాలు పరుగులు పెట్టారు. అయినవారి ఆచూకి కానరాక, ఊపిరాడని ఆ గుంపులోనే తమవాళ్లని వెతుక్కున్నారు చాలామంది. ఏం జరిగిందో అర్థంకాని అయోమయంలో అరుస్తూ, ఏడుస్తూ బయటికి పరుగెత్తారు అనేకమంది. పూలసజ్జలు, ఆరతిపళ్లేలు, పూజాద్రవ్యాలు ఎక్కడపడితే అక్కడ చిందరవందరంగా పడిఉన్నాయి. రెప్పపాటు కాలంలో అంతా అయిపోయింది. అభంశుభం తెలియని అమాయకులు, పిల్లల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. దీనికి ఎవరు సమాధానం చెబుతారన్నది కావాలి.

# తప్పుడు స్టేట్‌మెంట్లు తీసకుని జోగి అరెస్ట్

## ప్రభుత్వం తీరుపై మండిపడ్డ అంబటి రాంబాబు



అమరావతి, నేటిధాత్రి:
వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ ప్రతాపరెడ్డిని సెప్టెంబరు 24వ తేదీన పోలీసులు అరెస్టు చేశారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ జైలులోనే ఉన్నారు.. చంద్రబాబుపై ఇన్ స్టాలో పొలిటికల్ కామెంట్ పెట్టిన వ్యక్తికి ప్రతాపరెడ్డికి సంబంధం ఉందని అరెస్టు చేశారు.. చంద్రబాబు రైతులను బెదిరిస్తున్నారని ఇన్ స్టాలో ఎవరో పెట్టారు.. 41 రోజులుగా జైలులో ఉంచారు.. సోషల్ మీడియాలో రాజకీయ విమర్శలు చేస్తే అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికి రెండు సార్లు పోలీసులు ప్రతాపరెడ్డిని కస్టడీలోకి తీసుకుని విచారించారు.. అమ్మాయిల నగ్న వీడియోలతో డబ్బులు సంపాదిస్తున్నట్లు, వైసీపీ నుంచి డబ్బులు వస్తున్నాయని ఒప్పుకోవాలని పోలీసులు ఒత్తిడి చేశారని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఇక, అడ్వకేట్ ఉండడం వల్ల అది సాధ్యపడలేదని మాజీ మంత్రి అంబటి తెలిపారు. జోగి రమేష్ ను కూడా ఇలాగే తప్పుడు స్టేట్మెంట్లు తీసుకుని అరెస్టు చేశారు.. చిన్న చిన్న కేసులు పెట్టి వేధిస్తున్నారు.. తుఫాన్ వల్ల పంట దెబ్బతిందని చెబితే నష్టపరిహారం ఇవ్వమని బెదిరిస్తున్నారు.. మా వద్ద ఆధారాలు ఉన్నాయి.. తప్పుడు విచారణలను పోలీసులు మానుకోవాలి.. జోగి రమేష్ పై చంద్రబాబు, లోకేష్ కు కక్ష ఉంది.. ఎదో ఒక కేసు పెట్టి అరెస్టు చేయించాలని ప్రయత్నించారు.. దోషులు కానీ వారిని దోషులుగా చిత్రీకరించేందుకు తప్పుడు స్టేట్మెంట్లు తీసుకునే ప్రయత్నం దుర్మార్గం.. పోలీసులే దౌర్జన్యం చేసి తప్పుడు స్టేట్మెంట్లపై సంతకాలు తీసుకోవాలని చూస్తున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు.



# చైనాపై ట్రంప్ మళ్లీ పాతపాటే

- తైవాన్‌పై దాడి చేస్తే పరిణామాలు తీవ్రం
- హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు

వాషింగ్టన్, నేటిధాత్రి:
ఇటీవలే దక్షిణ కొరియా వేదికగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. ఆరేళ్ల తర్వాత ఇద్దరూ కలిశారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్‌ను ట్రంప్ ప్రశంసలతో ముంచెత్తారు. గొప్ప నాయకుడు అంటూ కొనియాడారు. సమావేశం తర్వాత 10 శాతం సుంకాన్ని తగ్గిస్తున్నట్లు కూడా ట్రంప్ ప్రకటించారు. కానీ ఇంతలోనే ఏమైందో.. ఏమో తెలియదు గానీ.. తాజాగా చైనాకు ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుతున్నాయనుకుంటున్న సమయంలో హెచ్చరికలు జారీ చేశారు. తైవాన్‌పై దాడిచేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు ఆ దేశ ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. ఆదివారం సీబీఎస్ న్యూస్‌తో '60 మినిట్స్' ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా తైవాన్‌పై చైనా దాడి చేస్తే అమెరికా సైన్యం పాల్గొంటుందా..? అని ప్రశ్న ఎదురైంది. 'ఇక్కడ నేను ఎలాంటి రహస్యాలు చెప్పలేను. అలాంటిది ఏదైనా జరిగితే మీకే ఆ విషయాలు తెలుస్తాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంతకాలం మేం ఏమీ చేయబోమని వారు చెప్పారు. ఎందుకంటే వారికి పరిణామాలు ఎలా ఉంటాయో తెలుసు. అని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం దక్షిణ కొరియా వేదికగా ట్రంప్, జిన్‌పింగ్ సమావేశం అయ్యారు. రెండు గంటల పాటు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. చైనాపై టారిఫ్‌లను 10 శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైందని చెప్పారు. చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. కానీ ఇంతలోనే ట్రంప్ స్వరం మారింది. కొద్దిరోజులకే ఏం జరిగిందో.. ఏంటో తెలియని పరిస్థితి.

# బాపట్ల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## అర్థరాత్రి కారును ఢీకొన్న లారీ: నలుగురు మృతి

బాపట్ల, నేటిధాత్రి:
బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం సత్యవతిపేటలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం అర్ధరాత్రి దాటాక ఒంటిగంట సమయంలో కారు, లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు మృతిచెందారు. మృతులను కర్లపాలెంకు చెందిన బేతాళం బలరామరాజు (65), బేతాళం లక్ష్మి (60), గాదిరాజు పుష్పవతి (60), ముదుచారి శ్రీనివాసరాజు (54)గా గుర్తించారు. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న 13, 11 ఏళ్ల వయసున్న ఇద్దరు బాలురు గాయపడ్డారు. ప్రస్తుతం వాళ్లకు



ప్రాణాపాయం తప్పినట్లు డాక్టర్లు చెప్పారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ కుమారుడి సంగీత్‌కు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# బార్క్ నకిలీ శాస్త్రవేత్తపై లోతైన విచారణ

- కీలక అంశాలు రాబట్టిన అధికారులు
- సమాచారాన్ని చేరవేసి బాగా సంపాదించిన దుడగుడు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ప్రస్తుతం దేశవ్యాప్తంగా కలకలం రేకెత్తిస్తున్న బార్క్ నకిలీ శాస్త్రవేత్త కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బార్క్ శాస్త్రవేత్తనని చెప్పుకుంటున్న నిందితుడు అక్తర్ కుతుబుద్దీన్ హుస్సైన్‌ను ఇటీవల ముంబై పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నిందితుడిది ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్ అని పోలీసులు గుర్తించారు. అతడి సోదరుడు అదిల్‌ను ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నారు. హుస్సైన్ సోదరులకు 1995 నుంచే అనుమానాస్పద రీతిలో వివిధ మార్గాల్లో నిధులు అందాయని ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు గుర్తించినట్టు తెలుస్తోంది. మొదట్లో లక్షల్లో చెల్లింపులు జరిగాయని, ఆ తరువాత ఇవి కోట్లకు చేరుకున్నాయని కూడా గుర్తించారు. భారత న్యూక్లియర్ వ్యవస్థలకు సంబంధించి సీక్రెట్ సమాచారం చేరవేసినందుకు నిందితులు ఈ డబ్బులు పుచ్చుకున్నట్టు అనుమానిస్తున్నారు. అక్తర్‌కు చెందిన ఓ ప్రైవేటు బ్యాంకు అకౌంట్‌లో అనేక అనుమానాస్పద లావాదేవీలు బయటపడ్డాయి. తానో సైంటిస్టు అని చెప్పుకున్నందుకు అతడిని 2004 దుబాయ్‌ను బహిష్కరించినట్టు కూడా వెలుగులోకి వచ్చింది. ఝార్ఖండ్‌లో తనకు తెలిసిన వారి ద్వారా ఆ సోదరులు పలు ఫేక్ ఐడీలను కూడా సమకూర్చుకున్నట్టు తెలిసింది. తమ పేరిట ఉన్న పలు బ్యాంకు అకౌంట్లను కూడా వారు క్లోజ్ చేసినట్టు దర్యాప్తులో తేలింది. ఇద్దరికీ ఐఎస్‌ఐతో లింకు ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులిద్దరూ పాకిస్థాన్‌కు వెళ్లివచ్చినట్టు కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తన ఐడీలు మార్చుకుంటూ అక్తర్ సీక్రెట్ జీవితాన్ని గడుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. వీటి సాయంతోనే విదేశీ పర్యటనలు చేశాడని అనుమానిస్తున్నారు. అరెస్టు సమయంలో అతడి నుంచి స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్స్‌తో పాటు పాత బ్యాంకు అకౌంట్‌ల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నిందితులకు ఏయే మార్గాల్లో నిధులు వస్తున్నాయో తెలుసుకునేందుకు విస్తృత స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

# వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగం

- ఇష్టానుసారంగా అరెస్టులతో బెదరింపులు
- ఆరగ్నైజింగ్ క్రైమ్‌కు పాల్పడుతున్న పెద్దలు
- పాలన పక్కన పెట్టిచన చంద్రబాబు
- జోగి రమేశ్ అరెస్ట్‌తో పరాకాష్టకు చేరింది
- మండిపడ్డ వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి

అమరావతి, నేటిధాత్రి:
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వానికి అర్థమే మారిపోయిందని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, కక్షసాధింపు ధోరణిలో ప్రభుత్వం నడుస్తోందని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఏ ప్రభుత్వాలు అయినా పనిచేస్తాయి.. మానిఫెస్టోలు అమలు చేయటంతో పాటు వ్యవస్థలకు అనుగుణంగా పనిచేయాలి.. కానీ, కూటమి ప్రభుత్వం మాత్రం వ్యవస్థలను గాలికి వదిలేసింది.. ప్రభుత్వమే నేరస్వభావం కలిగి ప్రత్యర్థి పార్టీల నేతలను టార్గెట్ చేస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితులు లేవు.. ప్రభుత్వం లోని పెద్దలే ఆర్గనైజ్డ్ క్రైమ్ కు పాల్పడుతున్నారు.. శాంతిభద్రతల పరిరక్షణ విషయం డొల్లగా మారిపోయింది.. చంద్రబాబు పొలిటికల్ గవర్నెన్స్ వికృత రూపంలోకి వెళ్ళిపోయింది.. మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ తో వీరి వికృత చేష్టలు పీక్ స్టేజ్ కు వెళ్లాయి.. అసలు ఈ ప్రభుత్వంలో ఏం జరుగుతుందని చూపించిన వ్యక్తిపై కేసులు పెట్టారు అంటూ మండిపడ్డారు.. నకిలీ మద్యం తయారు చేసి అమ్మే బ్యాచ్ ని పట్టుకున్నారు.. ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర తర్వాత కూడా మా నేతలపై నెపాన్ని వేయటం శోచనీయం అన్నారు సజ్జల.. టీడీపీ నేత జయచంద్రారెడ్డి ప్రత్యక్ష ప్రమేయంపై సాక్ష్యాధారాలు ఉన్నాయి.. టీడీపీ వాళ్ల పాత్ర క్లియర్ గా కనిపిస్తున్నా తిరిగి వైసీపీ నేతలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాపై అనేక ఆధార రహిత ఆరోపణలు చేశారు.. సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెట్టారు.. లడ్డూ కల్తీ అంటూ దాన్ని వివాదం చేశారు.. టీడీపీ గ్రూపుల్లో గొడవలతో జంట హత్యలు జరిగినా మా పార్టీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులపై కేసులు పెట్టారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. సోషల్ మీడియా కేసులో గంజాయి పెట్టి అక్రమ అరెస్టులు చేయటంతో హైకోర్టు కూడా మొట్టికాయలు వేసిందన్నారు సజ్జల.. తుని మైనర్ బాలికపై టీడీపీ నేత అత్యాచారానికి పాల్పడ్డ ఘటనలో నిందితుడు ఆత్మహత్యకు



పాల్పడ్డారు అన్నారు.. ఆ కేసుతో సంబంధం లేకపోయినా వైసీపీ కార్యకర్తలను స్టేషన్ కి పిలిచి ఇబ్బందులు పెడుతున్నారు.. తప్పు జరిగిన చోట యాక్షన్ తీసుకోకుండా సంబంధం లేని చోట మా పార్టీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు.. నకిలీ మద్యం తయారు చేసింది టీడీపీ నేతలు అని అన్నీ ఆధారాలు ఉన్నాయి.. అయినా అసంబద్ధంగా జోగి రమేష్ ను అరెస్ట్ చేశారు.. కేసు కోర్టుల్లో నిలిచినా.. లేకపోయినా కొన్నాళ్లు వైసీపీ వాళ్లను జైళ్లలో పెట్టొచ్చని ఆరాట పడుతున్నారు. జయచంద్రారెడ్డి గత ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేశారని అందరికీ తెలుసు.. ఆయన మనుషులే నకిలీ మద్యం ఫ్యాక్టరీలు నడిపి వాళ్ల షాపుల్లోనే అమ్మకాలు జరిగాయని ఆధారాలు ఉన్నాయి.. జయచంద్రారెడ్డి, జనార్ధన్ ఇద్దరికీ ఆఫ్రికాలో వ్యాపారాలు ఉన్నాయి.. ఎలక్షన్ అఫిడవిట్ లో కూడా జయచంద్రారెడ్డి తనకు ఆఫ్రికాలో వ్యాపారాలు ఉన్నాయని స్పష్టంగా ఇచ్చారని తెలిపారు.. రాష్ట్రంలో మద్యం విచ్చలవిడిగా ఉందని చంద్రబాబు ఒప్పుకున్నారు.. కట్టుదిట్టం చేస్తామని చెప్పారే కానీ పట్టించుకోలేదన్నారు సజ్జల రామకృష్ణారెడ్డి.. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం మద్యం షాపులు పొందిన టీడీపీ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తుంది.. జోగి రమేష్ అరెస్ట్ వ్యవహారం అసలు నియంతల పాలనలో కూడా ఉండదు అన్నారు. రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ పాలనలో వ్యవస్థలు నీరుగారిపోతున్నాయి.. తమ స్వప్రయోజనాల కోసం ప్రత్యర్థుల గొంతుక వినిపించకూడదు అని ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు.. గతంలో లేని విధంగా లోకేష్ నేతృత్వంలో విధ్వంసపాలన జరుగుతుంది.. కేవలం వాంగ్మూలాల ఆధారంగా తమకు ఇష్టం వచ్చినవారిని ఇష్టం వచ్చినన్ని రోజులు జైళ్లో ఉంచుతున్నారు.. ఒక్కొక్క ఇష్యూను డైవర్ట్ చేయటానికి ఒక్కొక్క వైసీపీ నేతను టార్గెట్ చేసి అరెస్టులు చేశారు.. ఎవరి మీద కోపం ఉంటే వాళ్ల అరెస్టులు కొనసాగుతున్నాయి.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపు నారా వారి కొత్త చట్టంలా మారింది.. జోగి రమేష్ ఇంట్లో పెన్ డ్రైవ్ లు, హార్డ్ డిస్క్ లు దొరికాయని చెప్తున్నారు.. చట్టాన్ని పూర్తిగా మిస్ యూజ్ చేస్తున్నారు.. నేరం చేయకున్నా శిక్షకు గురవుతున్నారు.. ఇంత జరుగుతున్నా రాష్ట్రంలో నకిలీ మద్యం నడుస్తూనే ఉందని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.



# అమెరికా అణ్వాస్త్ర ప్రయోగాలు

- సమర్థించుకున్న అధ్యక్షుడు ట్రంప్
- పాక్ కూడా పరీక్షలు చేసిందంటూ వ్యాఖ్యలు

వాషింగ్టన్, నేటిధాత్రి:
మూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించి ప్రపంచానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సవాల్ విసిరారు. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అగ్ర రాజ్యాధినేత తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. సీబీఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ (ఆనీతీ) ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయి. కానీ, వీటి గురించి ఆయా దేశాలు మాట్లాడట్లేదు. మేం అలా కాదు. ఏదైనా బహిరంగంగానే చేస్తాం. దాని గురించి మాట్లాడతాం. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా మేం వాటి జోలికి వెళ్లలేదు. ఇకపై అలా మిగిలి పోవాలనుకోవట్లేదు. ఇతర దేశాల మాదిరిగానే మేమూ ఈ పరీక్షలు నిర్వహిస్తాం అని ట్రంప్ వెల్లడించారు. రష్యా, చైనా వద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయి. మా దగ్గర అంతకంటే ఎక్కువే ఉన్నాయి. మావద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు పేల్చేయొచ్చు. కానీ, అణ్వస్త్రాల నిరాయుధీకరణ గురించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చించా అని ట్రంప్ తెలిపారు. అమెరికా అణ్వాయుధ పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఎప్పుడు, ఎక్కడ ఈ పరీక్షలు నిర్వహించనున్నారన్న విషయాన్ని మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో ఇటీవల చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీకి ముందు 'ట్రూత్ సోషల్'లో దీనిపై పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణు సామర్థ్యాలను పెంచుకుంటున్నాయి. అణ్వాయుధాల విషయంలో అమెరికా, రష్యా, చైనా ఐదేళ్లలోపు సమాన స్థాయికి చేరుకునే అవకాశముంది. అందుకే మన దేశం మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిన సమయం వచ్చింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు దీనికి సంబంధించిన ఆదేశాలు జారీ చేశానని ట్రంప్ తెలిపారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999